TIMES OF VARTHA (25-12-2024)MADK_times of varha main (13-2).qxd 12/25/2024 6:22 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ బుధవారం, 25 - డిసెంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 141 పేజీలు 07 వెల : 6/-




## ప్రభుత్వం 'కుంభకర్ణుని'లా నిద్రిస్తోంది

రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ:** పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని, దైనందిన అవసరాలకు చిన్న చిన్న విషయాలకూ వారు రాజీ పడవలసి వస్తోందని, కానీ ప్రభుత్వం ఏమో 'కుంభకర్ణుని'లా నిద్రిస్తోందని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం విమర్శించారు. ఢిల్లీ గిరి నగర్‌లో ఒక కూరగాయల మార్కెట్‌ను తాను సందర్శించి, గృహిణులతో జరిపిన ముఖాముఖిపై ఒక వీడియోను రాహుల్ తన సామాజిక మాధ్యమ వేదికల్లో పంచుకున్నారు. ఆహార వస్తువుల ధరల పెరుగుదల వల్ల తాము పడుతున్న ఇబ్బందులను వారు ఏకరవు పెట్టారని ఆయన తెలిపారు. 'కొన్ని రోజుల క్రితం నేను ఒక స్థానిక కూరగాయల మార్కెట్‌కు వెళ్లాను, కస్టమర్లతో కలసి షాపింగ్ చేస్తూ, సామాన్య ప్రజల బడ్జెట్ ఏవిధంగా క్షీణిస్తోందో, ద్రవ్యోల్బణం ఎలా ప్రతి ఒక్కరినీ ఇబ్బంది పెడుతోందో తెలుసుకోవడానికి విక్రేతలతో మాట్లాడాను' అని రాహుల్ ఆ వీడియోతో తన హిందీ పోస్ట్‌లో తెలిపారు. 'పెరుగుతున్న ధరలతో జనం సతమతం అవుతున్నారు, రోజువారీ అవసరాలకు చిన్న విషయాలకూ వారు రాజీ పడవలసి వస్తోంది' అని ఆయన పేర్కొన్నారు. 'వెల్లుల్లి, బఠాణీలు, ఇతర కూరగాయల ధరలపై చర్చించాం, జనం వాస్తవ అనుభవాలు విన్నాం. కిలో రూ. 400 వద్ద వెల్లుల్లి, కిలో రూ. 120 వద్ద బఠాణీలు అమ్మకం కావడం ప్రతి ఒక్కరి బడ్జెట్‌ను దెబ్బ తీసింది' అని ఆయన అన్నారు. ప్రజలు ఏమి తినాలని, దేనిని ఆదా చేయాలని

మిగతా 7లో..

### కార్పొరేట్ల స్వార్థం కోసమే

## మణిపూర్‌లో అల్లర్లు

- మత అల్లర్లకు బీజేపీ సర్కార్ ప్రోత్సాహం
- ఖనిజ సంపదను దోచే కుట్ర
- తెలంగాణ ఉద్యమంపై సమగ్ర పుస్తకం రావాలి
- 'నట్, బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"బీజేపీ ప్రభుత్వం మత అల్లర్లను ప్రోత్సహిస్తోంది. కార్పొరేట్ల ధనదాహం కోసమే మణిపూర్‌లో అల్లర్లను సృష్టిస్తోంది. అక్కడున్న అపార ఖనిజ సంపదను దోచుకునేందుకు రెండు గిరిజన తెగల మధ్య మారణకాండను ప్రోత్సహిస్తోంది. భారత బలగాలు మణిపూర్ లో శాంతిని నెలకొల్పలేవా? కేంద్రం తల చుకుంటే శాంతి భద్రతలను నెలకొల్పలేదా? దేశంలో నెలకొన్న భయానక వాతావరణంపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. అప్పుడే దేశంలో శాంతి నెలకొంటుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మాజీ ఎమ్మెల్సీ కొంపల్లి యాదవరెడ్డి రాసిన "నట్, బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్" అనే పుస్తకాన్ని మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా దురాక్రమణ, మణిపూర్ అల్లర్లతో పాటు దేశంలో అనేక చోట్ల అప్రకటిత యుద్ధ వాతావరణం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తమ అధికారం కోసం అల్లర్లు సృష్టిస్తూ దేశాన్ని తిరోగమనం వైపు తీసుకెళుతోందని ఆరోపించారు. యుద్ధాలనేవి, కష్టాలను, కన్నీళ్లను మిగిలిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో యాదవరెడ్డి లాంటి మేధావి శాంతిని కాంక్షిస్తూ పుస్తకాన్ని రాయడం అభినందనీయన్నారు. "చాలా మంది సిద్ధాంతాలు చెబుతారు. కానీ పాటించే వారు మాత్రం కొద్దిమందే ఉంటారు. సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్‌రెడ్డి లాంటి వారు హార్డ్ కోర్ కమ్యూనిస్టులు. జైపాల్ రెడ్డి, యాదవ రెడ్డి లాంటి వారు సాఫ్ట్ కోర్ కమ్యూనిస్టులు. దేశంలో పేదలకు అభివృద్ధి ఫలాలను అందించేందుకు వారు పదవుల కోసం కాకుండా, సిద్ధాంతాల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేశారు. తెలంగాణ ఉద్యమంలోనూ వారి కృషి ఎంతో ఉంది. తెలంగాణ కోసం తెర వెనుక కృషి చేసిన వారి నుంచి ముల్కీ- నాన్ ముల్కీ, తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమాలు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు సంపూర్ణ వివరాలతో ఒక పుస్తకాన్ని తీసుకు రావాల్సిన అవసరం ఉంది" అని సీఎం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ లోని అదానీ కంపెనీలో తయారవుతున్న డ్రోన్లను కట్టడి చేసే అధికారం రాష్ట్రానికి లేదనీ అది కేంద్రం పరిధిలో ఉంటుందని స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి వాటిని అడ్డుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రకటించారు. కార్యక్రమానికి హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నేడు ప్రపంచంలో అప్రకటిత యుద్ధం నడుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రష్యా - ఉక్రేయిన్, ఇజ్రాయిల్-పాలస్తీనాలే కాకుండా అనేక దేశాలు అంతర్యుద్ధాలతో సతమతవుతున్నాయని పేర్కొన్నారు. ఒక దేశం మరొక దేశాన్ని ఆక్రమించుకునే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ప్రపంచంలోని దాదాపు అన్ని

మిగతా 7లో..



### కేసీఆర్, హరీశ్‌రావులకు

## హైకోర్టులో ఊరట

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావుకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ఊరట లభించింది. వీరిద్దరిపై భూపాలపల్లి జిల్లా సెషన్స్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు సస్పెండ్ చేసింది. మేడిగడ్డ నిర్మాణంలో ప్రమాణాలు పాటించలేదని, దీనివల్ల ప్రజా ధనం వృథా అయ్యిందని రాజ లింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జిల్లా న్యాయస్థానం జులై 10న కెసిఆర్, హరీశ్‌రావు సహా ఆరుగురికి నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో కెసిఆర్, హరీశ్‌రావు తాజాగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టనుంది. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందన్న అంశంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలని కోరుతూ.. సోమవారం కెసిఆర్, హరీశ్‌రావులు హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. మంగళవారం దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన ఆర్డర్స్ సరిగా లేవని.. నోటీసులను సస్పెండ్ చేసింది. అలాగే, భూపాలపల్లి జిల్లా కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తికి నోటీసులు కోర్టు నోటీసులు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 7కు వాయిదా వేసింది.

## ఫలించిన హైవే వాహనదారుల చిరకాల కల

- ఎన్‌హెచ్ 163, ఎన్ హెచ్ 202లో అండర్ పాస్ బ్రిడ్జీల నిర్మాణాలకు కేంద్రం పచ్చ జెండా
- కొండమడుగు, అంకుశాపూర్, అండర్ పాస్ బ్రిడ్జీల నిర్మాణానికి టెండర్లు
- ఘట్కేసేర్, బీబీనగర్ ఎయిమ్స్, సింగమ్మగూడెం అండర్ పాసలకు డిపిఆర్, టెండర్ ప్రక్రియల అమోదం
- అనంతారంలో జంక్షన్ రంబుల్ స్ట్రిప్ పెడేడ్రియన్ లోలార్ బ్లింకర్లు / పవర్ బ్లింకర్ల ఏర్పాటు
- ఎన్ హెచ్ 202 జాతీయరహదారి లోని చౌటుప్పల్, చిట్యాల, పెదకార్తి ధర్మోజిగూడ ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలకు ప్రక్రియ పూర్తి



7లో..

- భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడి



## నాలుగేండ్లలో 20లక్షల ఇండ్లు నిర్మిస్తాం

సంక్రాంతికి భూమిపూజ .. రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా తెలంగాణలో వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇళ్లను నిర్మిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గృహనిర్మాణాలకు సంబంధించి మంగళవారం ఆయన హియాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించేందుకు రాష్ట్రంలోని 33 జిల్లాలకు 33 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి కలిగిన ప్రాజెక్ట్ డైరెక్టర్లను (పిడిలను) నియమించుకున్నామన్నారు. ప్రతి సంవత్సరం నాలుగున్నర లక్షల చొప్పున వచ్చే నాలుగేళ్లలో 20 లక్షలకు తక్కువ కాకుండా అత్యంత నిరుపేదలకు ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఈనెల23తేదీ నాటికి సుమారు 32 లక్షల దరఖాస్తులను పరిశీలించామని, రోజు కు నాలుగున్నర నుంచి ఐదున్నర లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, జనవరి మొదటి వారంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని మంత్రి తెలిపారు. ఆ తరువాత

మిగతా 7లో..

### నాలుగు గంటలు..

## 50కిపైగా ప్రశ్నలు

తొక్కిసలాట ఘటనలో కీలకాంశాలపై చిక్కడపల్లి పోలీసుల విచారణ

అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ రికార్డ్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి సినీనటుడు అల్లుఅర్జున్‌ను హైదరాబాద్ చిక్కడపల్లి పోలీసులు కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా సుదీర్ఘంగా విచారించారు. మంగళవారం ఉదయం 11.05 గంటలకు అల్లు అర్జున్ తన తండ్రి, నిర్మాత అల్లు అరవింద్‌తో కలిసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి, బన్నీ వాసు వీరితో ఉన్నారు. ఈ మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, సీఐ రాజునాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక గదిలో అల్లు అర్జున్‌ను విచారించారు. దాదాపు నాలుగు గంటల పాటు సాగిన విచారణలో పలు కీలక విషయాలను పోలీసులు రాబట్టినట్టు తెలుస్తోంది. 50కిపైగా ప్రశ్నలను అల్లు అర్జున్ ముందుంచి ఆయన స్టేట్మెంట్‌ను పోలీసులు రికార్డు చేసినట్టు తెలిసింది. అర్థమయ్యేలా సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేయాలని పోలీసులు భావించినట్టు సమాచారం. డిసెంబర్ 4న ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' బెనిఫిట్ షో చూసేందుకు భారీగా అభిమానులు రావడంతో జరిగిన తొక్కిస లాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు శ్రీతేజ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ ఘటనకు కారణమైన దాదాపు 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. అందులో భాగంగా అల్లు అర్జున్ పై బీఎన్ఎస్ 118 (1), బీఎన్ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. కోర్టులో హాజరు పరచగా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ అనంతరం పోలీసులు అల్లు అర్జున్‌ను విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్ కు రావాల్సిందిగా నోటీసులు జారీ చేయగా మంగళవారం

మిగతా 7లో..

TIMES OF VARTHA (25-12-2024)MADK_times of varha main (13-2).qxd 12/25/2024 6:22 AM Page 2



## యువత గంజాయి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**వాహనదారులు హెల్మెట్ ధరించాలి**

**బరువు కాదు బాధ్యత. హెడ్ కానిస్టేబుల్ ఆడేల్లు**




టైమ్స్ అఫ్ వార్త మాక్లూర్

యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అది బరువుకాదు బాధ్యత అని.మాక్లూర్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ అడెల్లు అన్నారు. నిజమాబాద్ ఇన్చార్జి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, నిజామాబాద్ పోలీస్ కళాబృందం వారిచే, మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిది బోర్గం గ్రామామంలో ప్రజలకు నాటక, ఆటలతో,మాదక ద్రవ్యాలపై, అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు.యువత గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటుపడి, జీవితంలో అనుకున్నమంచిపని సాధించలేక, భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. వాహన దారులు ఎల్మెట్ ధరించడం వలన అనుకోని పరిస్థితులలో ప్రమాదాలు జరుగుతే, ప్రాణా పాయస్థితి నుంచి బయటపడే అవకాశం ఉన్నదన్నారు. మహిళల భద్రత కోసం నిజామాబాద్ షీ టీం పని చేస్తుందన్నారు. అత్యవసర సమయములో 100 కి డయల్ చేయాలన్నారు. కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ అడెల్లితోపాటు,ఉమెన్స్ ఏఎస్ఐ పీరు బాయ్,పోలీస్ సిబ్బంది,కళాబృందం సభ్యులు,గ్రామ యువతి యువకులు,ప్రజలు పాల్గొన్నారు

# మంత్రి మండలి నుంచి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

**దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు**

**మానాల మోహన్ రెడ్డి డిమాండ్**

**అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు ఫిర్యాదు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రి మండలి నుంచి భర్త రఫ్ చేయాలని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఏఐసీసీ, పిసిసి ఆదేశాల మేరకు ఇటీవల పార్లమెంటులో అంబేద్కర్ ను అవమానిస్తూ మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాటలకు నిరసనగా వెంటనే అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు కలెక్టర్ ద్వారా మెమోరండం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హొందన్, నూడా చైర్మన్ కేశ వేణు అందరూ కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో 10 సంవత్సరాలుగా పాలిస్తున్న బిజెపి పార్టీ 10 సంవత్సరాలుగా రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ, అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనవాళ్లను తుడిపి వేయాలనే ఆలోచన చేస్తుందని, దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని మానాల మోహన్ రెడ్డి అన్నారు. పార్లమెంటులో అమిత్ షా మాట్లాడుతూ మాటిమాటికి అంబేద్కర్ అనడం కంటే దేవుని ప్రార్థిస్తే మంచిదని చెప్పడం ఏదైతే ఉందో దానిని దేశ ప్రజలందరూ ఖండిస్తున్నారని, దేశ స్వాతంత్ర పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించి దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ఆనవాళ్లు తుడిచే ప్రయత్నం చేస్తున్న బిజెపికి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు పార్లమెంటులో ప్రధాని ముందే హోం మంత్రి అలా మాట్లాడితే మోడీ స్పందించకపోవడం చూస్తుంటే దీని వెనుక మోడీ కూడా ఉన్నారని భావి స్తున్నామని, కావున వెంటనే అంబేద్కర్ గురించి తక్కువ చేసి మాట్లాడిన హోం మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని, అమీత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మానాల మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డీ రాజారెడ్డి, మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోపి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపూల్ గౌడ్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేణు రాజ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, జిల్లా ఫిషర్ మన్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంటు అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు వినయ్, నగర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుభాష్, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహీన్, జిల్లా కాంగ్రెస్ డెలిగేట్ ప్రమోద్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అపర్ణ, సంగెం సాయిలు, శోభన్, ఏడపల్లీ సంజయ్, సాయి కిరణ్, అవీన్, అజీజ్ ఆన్సర్, ఆడెం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పని చేయాలి



**మోర్తాడ్ జూనియర్ కళాశాలను తనిఖీలో జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ఆదేశించారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో తరగతి గదులను సందర్శించారు. అధ్యాపకుల బోధన, విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ప్రిన్సిపల్ అధ్యాపకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, ప్రతి రోజు విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ, దృష్టిని కొనసాగించాలని అన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి వస్తున్న పేద, బడుగు, బలహీన విద్యార్థుల భవిష్యత్ కు బాటలు వేసే విధంగా విద్యను అందించాలని అన్నారు. కళాశాల పరిసరాలను తనిఖీ చేసి ఆవరణ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కలను పెంచి విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. డ్రగ్స్ పై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. 2024 - 25 విద్యా సంవత్సరంకు రానున్న వార్షిక పరీక్షలకు అధ్యాపకులు ప్రణాళిక బద్ధంగా బోధన చేసి మంచి ఉత్తీర్ణత ఫలితాలను సాధించాలని ఆదేశించారు. రాబోయే ఇంటర్ ప్రయోగ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడంతో పాటు వెనుకబడిన బడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులతో పాటు వారు కూడా ఉత్తీర్ణులు అయ్యేందుకు ప్రణాళికతో పని చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ గంగాధర్ తో పాటు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఊట్ పల్లిలో శ్రీరామ భక్తహనుమాన్ విగ్రహ ఊరేగింపు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





బోధన్ మండలంలోని ఊట్ పల్లి గ్రామంలో శ్రీరామ భక్తహనుమాన్ విగ్రహా ఊరేగింపు కన్నుల పండుగగా నిర్వహించారు.శ్రీరామ భక్త హనుమాన్ నూతన మందిరం,విగ్రహా పునః ప్రతిష్టాపన లో బాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు మందిరంలో వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అందులో బాగంగా మంగళవారం నాడు గణపతి పూజా,పుణ్యవచనము పంచగశ్యమిళనము, గో పూజ,యాగశాల ప్రవేశం 25 న విగ్రహా అభిషేకం,హొమము,26 న యంత్ర ప్రతిష్టాపన, విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమాలు కలవని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం మహా అన్నప్రసాద వితరణ ఉంటుందని అన్నారు. విగ్రహా ఊరేగింపులో భక్తులు, మహిళలు, యువకులు,గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఆర్మూర్ మండలం పెర్కిట్ లో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, ప్లే గ్రౌండ్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా అని తనిఖీ చేశారు. పర్యవేక్షణ అధికారిణి ఎక్కడ ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించగా, సమ్మెలో పాల్గొంటున్నారని డ్యూటీ టీచర్ తెలిపారు. బాధ్యత కలిగిన వారు అందుబాటులో ఉంటూ పాఠశాల నిర్వహణను పక్కాగా పర్యవేక్షించాలని, విద్యార్థినులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ ఉడకబెట్టిన కోడిగుడ్లు అందిస్తున్నారా అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. సరుకులను స్టీల్ డబ్బాలలో నిల్వ ఉంచి, తప్పనిసరిగా వాటికి మూతలు బిగించాలని, కూరగాయలు, ఇతర సరుకులను నేలపై ఉంచకూడదని హితవు పలికారు. విజయ కంపెనీ వంటనూనె, విజయ డైరీ పాలను వినియోగించాలని సూచించారు.నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై ప్రశ్నించే అవకాశం కలిగించని కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజలు చెల్లించే టాక్స్ ను అభివృద్ధి కోసం నిధుల రూపంలో కేటాయించాల్సిందే**

**నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధుల మంజూరి పై**

**సీఎం సానుకూల స్పందన**

**విలేకరుల సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తన సొంత నియోజకవర్గ అభివృద్ధి కోసం, నియోజకవర్గ సమస్యలపై గలమెత్తి ప్రశ్నించేందుకు సైతం అవకాశం కల్పించని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండటం చాలా బాధాకరమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల అనంతరం మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు.. తెలంగాణ రాష్ట్రం 1200 మంది ఆత్మబలిదానాలతో ఏర్పడిందే నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలకు అవి దూరం అయినవి అనే ఆ పార్టీని బొంద పెట్టి కాంగ్రెస్ కు అధికారం కట్టబెడితే కాంగ్రెస్ కూడా అదే తోవలో నడుస్తుందన్నారు. తను మొదటి సారి ఎమ్మెల్యేగా గెలిచి తను ఎన్నో కలలతో, లక్ష్యలతో అసెంబ్లీలో అడుగు పెట్టినానని నియోజకవర్గన్ని అవినీతి రహితంగా, అభివృద్ధి దిశగా నడిపించాలానే సంకల్పంతో అసెంబ్లీకి వెళ్లి ప్రజా గొంతుకగా నియోజకవర్గ సమస్యలు వినిపించాలనుకుంటే సమయం ఇవ్వకుండా సభ సమయాన్ని వృధా చేసి, అనవసర విషయాల పైన చర్చ పెట్టారని ఆవేదన వ్యక్తం చేసారు. అసెంబ్లీ సమావేశాలు అంటేనే రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే శాసనాలు రూపొందించడం, ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం అని అన్నారు. ఇందులో ప్రజలకు ఏమి అవసరం ఉన్నాయో వాటిని చర్చించడం లాంటివి లేవని టిఆర్ఎస్, కాంగ్రెస్ ఒకరిపైన ఒకరు దుమ్మెత్తి పోసుకోవడానికే అసెంబ్లీ నిర్వహించినట్లు ఉందన్నారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ వైఖరి సభలో చూసాక ఇద్దరు తోడు దొంగలుగా వ్యవహరించి యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తు సభ సమయాన్ని వృధా చేసి తూ తూ మంత్రాంగా సభ పట్టుమని పది రోజులు నడపకుండా, నియోజకవర్గం సమస్యలు వినకుండా ఎమ్మెల్యేల ఆవేదన పట్టించుకోకుండా సభను ముగించడం అనేది యావత్ తెలంగాణ ప్రజలకు ద్రోహం చేసినట్లే అన్నారు. తెలంగాణ ప్రజలు ఆరు గ్యారంటీలు 420 హామీలు చూసి ఓటేసి గెలిపిస్తే వంద రోజులు అని సంవత్సరం గడుస్తున్న ఒక్కటి దిక్కు లేదన్నారు. ప్రజా సమస్యల పైన మన నియోజకవర్గ సమస్యల పైన అసెంబ్లీలో మాట్లాడుదాం అంటే మైక్ ఇవ్వరని, ఆరు గ్యారంటీలు అమలు చేసే సోయి లేదని కనీసం సభను ఆరు రోజులైన సరిగా నడపలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఎంత%ౌ%? ఉడితే ఎంత%ౌ%? అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పెత్తనం ఇస్తే పేనుకు పెత్తనం ఇస్తే తల అంత కొరిగినట్లు ఉ ందన్నారు. లక్షల కోట్లు అప్పు తెచ్చి యావత్ తెలంగాణ ప్రజల భవిష్యత్ ను అంధకారంలోకి నెట్టిన టిఆర్ఎస్ కు, కాంగ్రెస్ కు తెలంగాణ ప్రజల ఉసురు తప్పక తగులుద్దన్నారు. కాంగ్రెస్ పాలనలో కూడా అవే నిర్బంధాలు, అరెస్టులు కాంగ్రెస్ ఏడాది కాలంలో రైతులను అరెస్ట్ చేసిందని, విద్యార్థులను అరెస్ట్ చేసిందని, ఉద్యోగులను అరెస్ట్ చేసిందని, ప్రజా ప్రతినిధులను అరెస్ట్ చేసిందని, ఇండస్ట్రీ వాళ్ళను కూడా అరెస్ట్ చేసిందని మాట్లాడితే నిర్బంధం ఇదంతా చూస్తుంటే ఎమర్జెన్సీకి మించిన నిర్బంధాలు కనిపిస్తున్నాయన్నారు. దీంతో రాష్ట్రంలో క్రైమ్ రేట్ పెరిగిపోయిందన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు, రైతుల ఆత్మహత్యలు, అడ్మినిస్ట్రేషన్ అస్తవ్యస్తంగా మారిందని, ఇదేనా కాంగ్రెస్ నాయకులు మాట్లాడితే చెప్పే ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నించారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ మధ్య దోస్తీ ఎలా ఉందంటే నువ్ కొట్టినట్టు చెయ్, నేను ఏడ్చినట్టు చేస్తా అన్నట్లు ఉ ందన్నారు. తెలంగాణ సమాజాన్ని మోసం చేసి పక్క దారి పట్టిస్తున్నాం అనుకుంటున్నారు కాని వీళ్ళ డ్రామాలు తెలంగాణ ప్రజలందరు గమనిస్తున్నారన్నారు. అందులో భాగంగానే కేటీర్ అరెస్ట్ ఓ డ్రామా, హైడ్రా ఓ డ్రామా, మూసి ఒక పెద్ద కుంభకోణం, విజయోత్సవాల పేరుతో ప్రజాధనం వృధా చేసి ప్రజలను మభ్య పెట్టమని అనుకుంటున్నారన్నారు. కాని సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తారో... రాజీనామా చేస్తారో తెలంగాణ ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. ముఖ్యమంత్రి కి అల్లు అర్జున్ పై అర్ధ గంట చర్చ పెట్టి మాట్లాడే సమయం ఉంది కాని గురుకులాల్లో విద్యార్థులు కల్తీ ఆహారంతో చనిపోతే నోరు మేధపడు, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే నోరు మేధపడు, చర్చ పెట్టడు

## చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.





చెట్టుకు ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగు చూసింది. మాక్లూర్ పోలీసులు తెలిపిన ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మాక్లూరు మండలం మానిక్ బండర్ గ్రామానికి చెందిన నీలం రాజు అనే 26 సంవత్సరాల యువకుడు బోరం (కె)గ్రామ శివారులో దాస్ నగర్ నుండి మాక్లూర్ వెళ్లే రోడ్డు ప్రక్కన వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇట్టి విషయమై అటుగా వెళుతున్న వ్యక్తి డయల్ హండ్రెడ్ ద్వారా పోలీసులకు సమాచార మందించారు. పోలీసులు వెళ్లి మృతులను గుర్తించి, వారి కుటుంబ సభ్యులు సమాచారం అందించారు. మృతుని భార్య నీలం రేఖ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని తెలిపారు. మృతుడు కొద్దిరోజులుగా తాగుడుకి బానిసై ఎటువంటి పని చేయకుండా జులాయిగా తిరిగేవాడు.నిన్న సోమవారం భార్యతో,తండ్రితో గొడవపడి ఇంటి నుంచి బయటకు వెళ్లాడని, మృతుని భార్య బంగారం అమ్మటానికి ఒప్పుకొకపోవటంతో, మనస్థాపం చెంది చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం పోస్టుమార్టం నిమిత్తం, నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించి, దర్యాప్తు చేస్తున్నామని మాక్లూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## అమృతాదిత్య క్యాలెండర్ ఆవిష్కరణ..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణం లోని అమృతా దిత్య చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన సంవత్సర క్యాలెండర్ లను మంగళవారం బోధన్ ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాస్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ లో ఛైర్మెన్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, డైరక్ట ర్లు బుర్క శంకర్ గౌడ్,నరేష్ అప్పా,బచ్చు ప్రతాప్ గుప్తా, ప్రసాద్, ఎల్లమ్మయ్య లు ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
25-12-2024


# జాతీయస్థాయి సాఫ్ట్ బాల్‌లో రాష్ట్ర బాలికల జట్టుకు ఛాంపియన్షిప్

**జట్టు విజయానికి కీలకపాత్ర పోషించిన జిల్లా క్రీడాకారులు**

**ముఖ్య అతిధుల చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ అందుకున్న జిల్లా క్రీడాకారులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్






జాతీయ స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ లో నిజామాబాద్ జిల్లా జట్టు ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి గంగ మోహన్ తెలిపారు. ఈనెల 20 నుంచి 24 వరకు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం జమ్మూ తావిలో జరిగిన 37వ జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టు ఫైనల్ మ్యాచ్లో ఆంధ్రప్రదేశ్ జట్టుపై 5-2 పరుగులతో విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్ర జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన జిల్లా క్రీడాకారులు బి. నిశిత (సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి), ఆర్. సౌజన్య (సాంఘిక సంక్షేమ పాఠశాల ఆర్మూర్), డి. లిఖిత (సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి), జి. వర్షిని (సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి), డి. కీర్తన ((సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి), కె. సంహిత (సాంఘిక సంక్షేమ పాఠశాల ధర్మారం)ట్రోఫీ తో పాటు గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శర్మద్ ఆఫీస్ సెక్రటరీ, గవర్నమెంట్ యూత్ అండ్ స్పోర్ట్స్ సర్వీసెస్ జమ్మూకాశ్మీర్, ప్రత్యేక ఆహ్వానితులుగా సాఫ్ట్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రెటరీ జనరల్ ప్రవీణ్ అనౌకర్ చేతుల మీదుగా అందుకున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్, ఉపాధ్యక్షుడు కే. శోభన్ బాబు, అభిషేక్ గౌడ్, ఇండియా కోచ్ డాక్టర్ కృష్ణ, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్, సాంఘిక సంక్షేమ విద్యా సంస్థల జిల్లా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పి. నీరజ రెడ్డి, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిలు మర్కంటి సుజాత, చిప్ప నవీన్, జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, సొప్పరి వినోద్, జిల్లా సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు జైడి రాజ్ కుమార్, పవన్ కుమార్, సంగీతరావు, సునీత, రాజేందర్, జిల్లా సాఫ్ట్ బాల్ కోచ్ లు ఈ. నరేష్, వి. మౌనిక, హెచ్. అనికేత్, జోష్న, స్వప్న, శ్రీలత, లత తదితరులు అభినందించారు.

## బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం ఇంట్లో ఘనంగా అయ్యప్ప పడిపూజ



**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు...హో**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రతి ఏటా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తన ఇంట్లో పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారు. దీంట్లో భాగంగా మంగళవారం అంగరంగ వైభవంగా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. పాదయాత్ర గురుస్వామి వినయ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ పడిపూజ కార్యక్రమం నేత్ర పర్వంగా సాగింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన అయ్యప్ప భక్తుల భజన,అయ్యప్ప స్వామికి నేయాభిషేకం,పాలాభిషేకం,గందాభిషేకం, బస్మాభిషేకం, పంచామృతభిషేకంతో అయ్యప్పను అభిషేకాలను నిర్వహించారు. అయ్యప్ప భక్తులు పాడిన పాటలు, భజన ఎంతో ఆకట్టుకుంది, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు ఈ పడిపూజ కార్యక్రమం లో పాల్గొని, అయ్యప్ప స్వాముల భజన కార్యక్రమంలో నిమగ్నమై పులకించిపోయారు. అనంతరం అయ్యప్ప స్వామికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన సోదరుడు శంభు రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాత కార్యక్రమం, అయ్యప్ప స్వాములకు దక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## బోనాలెత్తి ఊరేగింపుగా వెళ్ళిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ






నిజమాబాద్ జిల్లా కేంద్రంలో విద్యా శాఖ - సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో చేస్తున్న సమ్మెలో భాగంగా 18వ రోజు వినూత్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనసు కరిగేలా అమ్మవారు చూడాలని పోచమ్మకు సమగ్ర శిక్షా బోనాలు సమర్పించే కార్యక్రమం చేపట్టారు. సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగినులు కొత్త కుండల్లో సాంప్రదాయ పద్ధతిలో బోనం ఎత్తుకొని తోటి ఉద్యోగులు డప్పులు కొడుతూ బోనాల నృత్యాలతో తమ డిమాండ్ల సాధన కోసం దీక్షా స్థలి నుంచి పోచమ్మ గల్లిలో గల పోచమ్మ గుడి వరకు ఉత్సవం తలపించేలా వెళ్లి పెరుగు నైవేద్యం,చీర,పూలు అమ్మవారి విగ్రహం ఎదుట సమర్పించారు. బోనాలు వేసి అమ్మలను గన్న మాయమ్మ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనసు కరిగి మా డిమాండ్ లు పరిష్కారం అయ్యేలా చూడమ్మ అని వేడుకున్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజు, భూపేందర్ మాట్లాడుతూ 18 రోజుల సమయం గడిచినప్పటికీ ఈ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుండా సాత్సారం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే మా ప్రధాన డిమాండ్ అయినా రెగ్యుల రైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో మా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్,కోశాధికారి ప్రసాద్,మహిళా అధ్యక్షురాలు గంగామని, నాయకులు రాజు,విద్యాసాగర్,రవి, కిరణ్, పుష్ప, పవిత్రన్, స్వర్ణ కుమారి, గంగాధర్, అఫ్సర్, రాణి, సుప్రజా, నగేష్ గౌడ్, రాజన్న, ప్రకాష్, మోహన్,రమేష్,నవీన్, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం నేరడ గ్రామంలో సాయంత్రం సిపిఐ పార్టీ గ్రామ శాఖ ముఖ్య నాయకుల సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి ఎర్ర బాబు పాల్గొని ఈ నెల 26న సిపిఐ పార్టీ 100 సంవత్సరాలలో అడుగుపెడుతున్న సందర్భంగా ఖమ్మంలో జరిగే ప్రదర్శన బహిరంగ సభలో సిపిఐ పార్టీ కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు, గ్రామ శాఖ కార్యదర్శి షేక్ దస్తగిరి, గోగుల అది, పెరిక ప్రభాకర్ పాల్గొన్నారు.

## 100% ఉత్తీర్ణత సాధించాలి.. నోడల్ అధికారి షేక్ సలాం..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



100% ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యా బోధన కొనసాగాలని నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు .బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అధ్యాపకుల అకాడమిక్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. అధ్యాపకులు బోధించే 90 రోజులు యాక్షన్ ప్లాన్ ప్రకారం విద్యార్థులు బాగా చదివి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# సీఎంకు పాలన చేతకాకే గత బిఆర్ఎస్ పాలన పై ఆరోపణలు




**మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి**

టైమ్స్ అఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు నిర్వహించిన పత్రిక సమావేశంలో మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు రాచకొండ గిరి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో రాష్ట్రం పదెండ్ల వెనుకకు నెట్టివేయబడిందని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న పరిపాలనలో కీలక శాఖలైన విద్యాశాఖ,హెూంశాఖ కు మంత్రి లేకపోవడం రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలు మన కళ్ళ ముందున్నాయని.గురుకులాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు చనిపోతున్న వారి తల్లిదండ్రుల ఆర్తనాదాలు,ప్రజల బాధలు ప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న తీరు ఏదైతే ఉందో దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాట్లాడారు.అదేవిధంగా 6 గ్యారంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసం చేశారని, వంద రోజుల్లో అమలు చేస్తామన్న పథకాలు 365 రోజులు దాటిన పూర్తిస్థాయిలో అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని.కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో మోసపోని వర్గమే లేదని రైతులను, విద్యార్థులను,దళితులను,సబ్బండ వర్గాలను ఇబ్బందుల గురిచేస్తుందాని,రైతుబంధు లేదు,దళితబందు లేకపోవడంతో గత బిఆర్ఎస్ సర్కారు పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు కొనసాగింపు లేకపోవడంతో నేడు ప్రజలు కాంగ్రెస్ పార్టీ హామీలను నమ్మీ మోసపోయామనే విషయాన్ని గ్రహించి ముక్కునవేలేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు,చివరకు వృద్ధాప్యంలో చివరి రోజులు గడుపుతున్న వృద్ధులను సైతం మోసగించినది కాంగ్రెస్ పార్టీ అని పింఛన్ల పెంపు,ఎన్నికల ప్రచారం లో వచ్చే నెలలో ఫించన్ పెంచి ఇస్తామని, ఏడాదైనా దిక్కేలేదని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో నతనడకన సర్వే పనులు నిర్వహిస్తున్నారని గ్రామాలల్లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయో,ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయో అనే వివరాలను అర్హులైన వారిని గ్రామసభ ద్వారా గుర్తించాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా సబ్బండ వర్గాలను హక్కును చేర్చుకొని గత దశాబ్ద కాలం పాటు పరిపాలన సాగించిన కేసీఆర్ నాయకత్వాన్నే తెలంగాణ ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అబద్ధపు ప్రచారాలు చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని,కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలల్లో తిరిగే పరిస్థితి లేదని తెలిపారు.ఈ సమావేశంలో యువజన విభాగం మండల నాయకులు కొప్పు రామకృష్ణ,సందా శ్రీకాంత్,గుండమల్ల కిరణ్,గుండమల్ల అరరింద్,చెర్క శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారి 5వ వార్షిక బ్రహ్మోత్సవలు

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నీ ఆహ్వానించిన - రాచకొండ రాజప్ప కమిటీ**



టైమ్ ఆఫ్ వార్త - మునుగోడు ప్రతినిధి గజం శ్రవణ్

సంస్థాన్ నారాయణపూర్ మండల పరిధిలోని రాచకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి 5వ వార్షిక కళ్యానోత్సవం డిసెంబర్ 26 వ తేది గురువారం నాడు జరిగే కళ్యాణానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా రాచప్ప కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందజేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, వట్టికోటి శేఖర్, రాచప్ప సమితి అధ్యక్షులు, బద్దుల కృష్ణ కుమార్ యాదవ్, రాచప్ప సమితి ప్రధాన కార్యదర్శి సూర పెళ్లి వెంకటేష్, కేశెట్టి దశరథ, నిమ్మల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుంకుడు మోరి తాండలో శతాధిక వృద్ధురాలు మృతి..



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం లోని మొగులను పల్లి పంచాయతీ పరిధిలోని దుంకుడు మోరి తండా కు చెందిన శతాధిక వృద్ధురాలు స్ఫూర్తి బాయి (104) మంగళ వారం మృతి చెందారు. 1921లో ఆమె జన్మించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మరణించే వరకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా జీవించిందని బంధువులు చెప్పారు.

## కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి తొలగించాలి

**ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఏఐసిసి, పిసిసి, పిలుపు మేరకు మంగళవారం బాన్స్ వాడ పట్టణంలో అంబెడ్కర్ చౌరస్తా నందు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ల ఆధ్వర్యంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు రాజ్యాంగంతో దిక్సూచిని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల పేద ప్రజల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ పై కేంద్ర మంత్రి పదవిలో ఉన్న అమీత్ షా దళిత వర్గాల మనోభావాలను దెబ్బతీసినందుకు కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించడమే కాకుండా బిజెపి పార్టీ నుండి ఆయనను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలేఖ్ , మున్సిపల్ ఛైర్మెన్ జంగం గంగాధర్ , మాజీ జెడ్పి కో ఆప్షన్ సభ్యులు అలీ బిన్ అబ్దుల్లా,ఎజాస్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్‌లు సురేష్ బాబా , శ్యామల , కృష్ణ అంజిరెడ్డి , హన్మాండ్లు, హన్మంత్, పవన్, శంకర్, అలీమొద్దీన్ బాబా ,షాహబ్, శ్రవణ్అజీమ్ ,అఫ్రోజ్ ,గతదితరులు నాయకులూ, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## వాజ్‌పేయ్ శతజయంతి వేళ.. ఎన్డీఎ ప్రత్యేక భేటీ

న్యూఢిల్లీ, దివంగత ప్రధాని వాజ్‌పేయి జనయంతిని పురస్కరించుకుని అధికార ఎన్డీయే కూటమి భాగస్వామ్యపక్షాలు బుధవారం దిల్లీలో భేటీ కానున్నాయి. దివంగత నేత, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ శత జయంతి వేడుకల నేపథ్యంలో ఎన్డీయే నేతలు ఆయనకు ఘనంగా నివాళులర్పించనున్నారు. అనంతరం భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో బుధవారం సాయంత్రం 4గంటలకు భేటీ కానున్నట్లు సమాచారం. దేశంలో తాజా రాజకీయ పరిస్థితులు, ఇటీవల పార్లమెంటు సమావేశాల్లో చోటుచేసుకున్న ఘటనల, తదుపరి కార్యాచరణపై చర్చించే అవకాశం ఉంది. ఈ కీలక భేటీకి తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సహా ఎన్డీయే పక్షాలకు చెందిన నేతలు హాజరుకానున్నారు.రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమ్మారం నెలకొంది.

TIMES OF VARTHA (25-12-2024)MADK_times of varha main (13-2).qxd 12/25/2024 6:22 AM Page 4

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
25-12-2024



# అభివృద్ధికి అడ్డు పడితే సహించేది లేదు...

### ప్రజా ప్రయోజనార్థం కోసం స్థలాన్ని ఏర్పాటు చేస్తే హౌసింగ్ బోర్డ్ అధికారులు బోర్డులను ఏర్పాటు చేయడం దారుణం..ఎమ్మెల్యే కృష్ణా రావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రభుత్వ పాఠశాలకు, ప్రజా ప్రయోజనార్థం ఏర్పాటుచేసిన స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు బోర్డులను ఏర్పాటు చేయడం దారుణమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.కే.పి.హెచ్.బి కాలని రమ్య గ్రౌండ్ వద్ద గత ప్రభుత్వంలో హౌసింగ్ బోర్డ్ భూములలో ప్రజా ప్రయోజనార్థం 10 శాతం స్థలాన్ని దేవాలయాలు, విద్యా సంస్థలు, పార్కు ఏర్పాటుకు కేటాయించాలి.అందులో భాగంగానే ప్రభుత్వం పాఠశాల కొరకు స్థలాన్ని సేకరించి పాఠశాల పనులు జరుగుతుంటే హౌసింగ్ బోర్డ్ అధికారులు ఆ స్థలంలో ఎలా బోర్డులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి చేయాలి తప్ప, అభివృద్ధికి ఆటంకాలు జరిగేలా చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు ప్రజా ప్రయోజనార్థం భాగంగానే గత ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హౌసింగ్ బోర్డ్ అధికారులు ఏర్పాటుచేసిన బోర్డులను తొలగించాలని లేనిచో హౌసింగ్ బోర్డ్ కార్యాలయం వద్ద ధర్నా చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ,మాజీ కార్పొరేటర్ బాబురావు,గౌసుద్దిన్, సాయి బాబా చౌదరి, శ్యామల రాజు, గోపి, లక్ష్మిరాజు, లతా, రాము, వెంకట్ రెడ్డి , తులసి రెడ్డి ,కచ్చిన్, తదితరులు పాల్గొన్నారు

## బాబా సాహెబ్ అంబేద్కర్ కచ్చితంగా భగవంతుడే....

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్లమెంటులో జరిగిన చర్చ సందర్భంగా అధికార పక్షం మరీ ముఖ్యంగా బీజేపి దేశ ప్రజలకు ఎటువంటి సందేశాన్ని యివ్వ దలచిందో అర్థం కాలేదు.మన రాజ్యాంగం సమస్త దేశ ప్రజలను, ప్రాంతాలకు, భాషలకు, మతాలకు , కులాలకు అతీతంగా అందరినీ కలిపి వుంచి భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతున్న పవిత్ర గ్రంథం,బాబా సాహెబ్ అంబెద్కర్ అందించిన మన రాజ్యాంగం. ఆ నాడు కాంగ్రెస్ పార్టీ , పార్టీ పెద్దలు అంబేద్కర్ విశిష్ట జ్ఞానాన్ని గుర్తించి వారిని రాజ్యాంగ రచనా కమిటీ కీ చైర్మన్ భాద్యతలు అప్పగించి తగు రీతిన గౌరవించింది, ఆ సందర్భంగా అనేక మంది వారి వారి అభిప్రాయాలను వ్యక్త పరిచారు.అంతిమంగా బాబా సాహెబ్ ఆలోచలకు అనుగుణంగా రాజ్యాంగం నిర్మాణం జరిగి, జవహర్ లాల్ నెహ్రు, సర్దార్ పటేల్, మౌలానా అబుల్ కలాం అజాద్ వంటి నాయకుల సహకారంతో ఆమోదం పొందింది. రాజ్యాంగం యొక్క 75 సంవత్సరాల ఘన చరిత్రలో దేశ నిర్మాణంలో భాగమైన పెద్దలను వారి త్యాగాలను, దూరదృష్టిని చిన్నది చేసి చూపే అల్ప బుద్ధి, హెూ మంత్రిఅమిత్ షా రాజ్య సభలో , దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన బాబా సాహెబ్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు నూటికి నూరు శాతం అక్షేపనీయం, ఖండనీయం . ఆ యా యుగాలలో మానవులుగా జన్మించి వారి ప్రవర్తన ద్వారా శ్రీ రాముడు, శ్రీ కృష్ణుడు భగవంతుని గా కీర్తింప బడుతున్నారో, ఈ నాటి మన భారత ప్రజాస్వామ్య యుగంలో అంబేద్కర్ కచ్చితంగా దేవుడే వారిని స్మరించ కుండా కీర్తించకుండా వుండలేము. అమిత్ షా తను చేసిన వ్యాఖ్యలకు గాను తక్షణం దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాము.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

గత కొన్ని రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బిక్కనూరి యాదయ్య,అయ్యాల సంతోష్ డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో కొన సాగుతున్న సమ్మెకు వారు మంగళవారం మద్దతు తెలుపుతూ దీక్షలో కూర్చు న్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.ఉద్యోగుల డిమాండ్ పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు.వెంటనే స్పందించి అటు విద్యార్థులకు ఇటు ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.విద్యా శాఖలో విలీనం చేసి అన్ని సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు..

## సాంకేతిక వినియోగంతో పాటు సైబర్ నేరాల సంఖ్య అదే స్థాయిలో పెరుగుతోంది



### సైబర్ నేరాలకు చెక్కు పెట్టేందుకు సిబ్బంది సమర్థవంతంగా సేవలు అందించాలి
### అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) జి. బస్వారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నేటి రోజుల్లో సాంకేతిక వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో అదే స్థాయిలో సైబర్ నేరాల సంఖ్య సైతం పెరిగిపోతున్నాయని నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) జి. బస్వా రెడ్డి అన్నారు.తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ హైదరాబాద్ ఆదేశానుసారం నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సింధూ శర్మ సూచనల మేరకు నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సైబర్ క్రైమ్ సిబ్బందిని చైతన్యం చేయడం కోసం అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) జి. బస్వారెడ్డి పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ ఎ.సి.పి వై. వెంకటేశ్వర రావు ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., సాంకేతిక వినియోగం ఎక్కువ కావడం వల్ల సైబర్ నేరాల సంఖ్య అదే స్థాయిలో పెరిగి పోయిందని, సైబర్ నేరాలకు చెక్ పెట్టడం, సైబర్ క్రైమ్ సిబ్బంది సమర్థవంతంగా సేవలందించడం లక్ష్యంగా పని చేయాలని సూచించారు. సైబర్ క్రైమ్ సిబ్బంది గ్రామ గ్రామాన అవగాహణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్టు అని చాలా ఫోన్లు వస్తున్నందున అసలు డిజిటల్ అరెస్టులు అనేది ఎక్కడ లేదని, ఇందు కోసమే పోలీస్ శాఖ ప్రత్యేకంగా కార్యాచరణ రూపొందించి 1930 ద్వారా కూడా సైబర్ క్రైమ్ రిపోర్ట్ చేయవచ్చని తెలిపారు. ప్రధానంగా భాదితులు డబ్బులు పోయిన వెంటనే ఫిర్యాదుచేయడానికి ముందుకు రావాలని, మోసపూరిత లావాదేవీలు జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే వాటిని తక్షణం నిలిపి వేసి సంబంధిత వారి ఖాతాను ఫ్రీజ్ చేసే విధంగా చూడాలని, సైబర్ నేరాల కేసుల్లో పూర్తి స్థాయి ఆధారాలను సేకరించి నేరస్థులను గుర్తించాలని, వారికి శిక్ష పడేలా చేయడం ద్వారా భాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఇందుకోసం నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రజలకు అవగాహణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో సైబర్ క్రైమ్ పోలీసులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యాక్రమంలో సైబర్ క్రైమ్ ఎ.సి.పి వై. వెంకటేశ్వర రావు, నిజామాబాద్ ఎ.సి.పి. రాజా వెంకట్ రెడ్డి, టౌన్ సి.ఐ శ్రీనివాస్ రాజ్, డిచ్పల్లి సి.ఐ మల్లేష్, సైబర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ముకీద్ పాషా, సి.సి.ఆర్.బి సిబ్బంది, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ సురేష్ షట్కర్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన

### బాన్సువాడ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

సురేష్ కుమార్ షెట్కర్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతనంగా బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్ గామంత్రి అంజవ్వ గణేష్ ముదిరాజ్ ని కమిటీ సభ్యులని నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపిన బాన్సువాడ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం సీనియర్ నాయకులు మంత్రి గణేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రతాప్ సింగ్, కమ్మ సత్యనారాయణ, కిషోర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూ న్యూస్, తోపాటు తదితరులు, పాల్గొన్నారు.

## నాన్ డిటెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

### యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మహేష్ డిమాండ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం అమల్లో భాగంగా నాన్ డి టెన్షన్ విధానాన్ని రద్దు చేయడాన్ని యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా వ్యతిరేకిస్తున్నామని నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు పోషమైన మహేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నూతన జాతీయ విద్యా విధానం పూర్తిగా ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలకు లాభం చేకూర్చే విధంగా ఉన్నందున దీన్ని యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా వ్యతిరేకిస్తూ, అనేక సవరణలు చేయాలని అనేక సందర్భాలలో తెలియజేశామన్నారు. అదేవిధంగా ఈ నూతన జాతీయ విద్యా విధానంలో ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి పరిచే అంశాలు ఎడారిలో ఎండమావుల వలె ఉన్నాయని అన్నారు. అలాగే ఇప్పుడు నాన్ డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయడం వల్ల ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అలాగే ఇందులో ఒకవేళ ఐదవ తరగతి, 8వ తరగతి పరీక్షల్లో ఫెయిలవుతే రెండు నెలల వ్యవధిలో మళ్లీ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలియజేసినప్పటికీ, ఇప్పటికే చాలా ప్రాంతాల్లో విద్యార్థులు పరీక్షల భయంతో పాఠశాలకు వెళ్లకుండా ఇతర పనులకు వెళ్తున్నారని, ఇప్పుడు ఈ రకంగా నో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయడం వల్ల చదువుకు దూరమయ్యే ఈ విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందా అని ప్రశ్నించారు. అదేవిధంగా మారుతున్న కాలానుగుణంగా అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయి. అదే రకంగా విద్యారంగం కూడా అభివృద్ధి చెందేరకంగా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ విద్యా వ్యవస్థను బాగు చేసి, కనీస మౌలిక సదుపాయాలు, కల్పిస్తూ ఏవైనా మార్పులు చేస్తే లాభం ఉంటుంది కానీ ప్రభుత్వ విద్య రంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించకుండా సరికాదు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం నాన్ డిటెన్షన్ విధానాన్ని మాత్రమే కొనసాగిస్తామని తీర్మానం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## 28న ఐక్యం కానున్న రెండు సిపిఐ (ఎం-ఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీలు

### విలీన సభను విజయవంతం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రంలో రెండు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను డిసెంబర్ 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని, ఈ సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నగరంలో నీలం రామచంద్రయ్య భవన్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో విలీన సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆకుల పాపయ్య మాట్లాడుతూ భారత విప్లవోద్యమం దశాబ్దాల తరబడి విప్లవోద్యమ అభివృద్ధి కోసం లెక్కలేనాన్ని పోరాటాలు న్యూడెమోక్రసీ సాగించిందని, గణనీయమైన విజయాల సాధించిందని ఇంకా సాధించవలసింది ఎంతో ఉందన్నారు. మార్క్సిజం లేనినిజం మావో ఆలోచన విధానం ప్రాపంచిక దృక్పథంతో చారిత్రక అవసరంగా 1969లో ఏర్పడిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గత 50 ఏళ్లకు పైగా తన లక్ష్యమైన నూతన ప్రజాస్వామ్య విప్లవాన్ని సాధించడంలో ఎన్నో కష్టాలకు నిర్బంధాలకు చిత్రహింసలకు గురయ్యాయని, అనేకమంది అమరవీరులయ్యారని, అమరవీరుల లక్ష్యాన్ని సాధించే క్రమంలో విప్లవ సంఘాలన్నీ ఏకం కావలసి అవసరం ఉందని తెలిపారు. ఒకే సైద్ధాంతికంగా రాజకీయ విధానం కలిగిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ 2013 నుంచి రెండు పార్టీలు విడిపోయి కొనసాగుతున్న క్రమంలో అఖిల భారత స్థాయిలో 4 విప్లవ సంస్థల మధ్య ఐక్యత చర్చలు గత ఐదు సంవత్సరాలు కొనసాగుతున్నప్పటికీ ఆశినంత పురోగతి పెద్దగా లేదని వివరించారు. ఈ నేపథ్యంలో సైద్ధాంతికంగా రాజకీయపరంగా భావసారూప్యం కలిగి ఉన్న రెండు న్యూడెమోక్రసీ పార్టీలు గత 8 నెలలుగా ఐక్యత ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి ఐక్యత చర్చలు ఫలప్రదమై డిసెంబర్ 28న పార్టీల ఐక్యత ప్రకటన చేయాలని నిర్ణయించాయని తెలిపారు. కావున పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున తరలి విలీన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వేల్పూర్ భూమయ్య, నీలం సాయి బాబా, శివకుమార్, రమేష్, జన్నారపు రాజేశ్వర్, మోహన్, రాజు, శంకర్, దేవస్వామి, కృష్ణగౌడ్, బన్సి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమార్చన, అన్న ప్రసాద వితరణ మహెూత్సవం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం మహిళా భక్తులు ప్రత్యేకంగా సామూహిక కుంకుమార్చన మహెూత్సవం చేపట్టారు. అంతకుముందు అమ్మవారిని అందంగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేసి, ధూప, దీప, నైవేద్యా లు, సమర్పించి హారతి ఇచ్చారు. ప్రముఖ వ్యాపారవేత తాటి విజయలక్ష్మి -శివరాజులు వారి ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. డిసెంబర్ నెల మొత్తం నాలుగు వారాలపాటు ఆయననే అన్నప్రసాద వితరణ దాతగా నిలిచారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు పూలమాల, జ్ఞాపిక, శాలువతో అన్న ప్రసాద వితరణ దాతకు ఘనంగా సన్మానించి అభినందనలు, కృతజ్ఞతలు, తెలియజేశారు. విశ్వ పాలిని జగన్మాత ఆశీస్సులు ఎల్లవేళలా వారిపై వారి కుటుంబ సభ్యులపై ఉండాలని మనసారా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, అమ్మ స్వాములు, అమ్మవారిభక్తులు,కాలనీవాసులు, తదితరులు, భారీ సంఖ్యలో పాల్గొని శ్రీ కోట దుర్గమ్మ కృపకుపాత్రులయ్యారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు వీరబెల్లి రఘునాథ రావు సంఘీభావం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు పూర్తి సంఘీభావం ప్రకటిస్తున్నట్లు బిజెపి నిజామాబాద్, అదిలాబాద్, మెదక్, కరీంనగర్ పట్టాభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వీరబెల్లి రఘునాథరావు సంఘీభావం తెలియజేశారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గల ధర్నా చౌక్ లో దీక్షా శిబిరాన్ని సందర్శించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.ముఖ్యంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని వీరి న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారం కొరకు చర్చలకు పిలవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మేధావుల ఫోరం జిల్లా కన్వీనర్, రిటైర్డ్ ఇన్చార్జి ఎంఈఓ, బిజెపి నాయకులు కొండ ఆశన్న, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
25-12-2024


## కుర్నాపల్లిలో మళ్లీ ఎలుగుబంటి కలకలం...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లిలో మళ్లీ ఎలుగుబంటి కలకలం నెలకొన్నది.గతవారం రోజుల క్రితం గ్రామంలోని చెరువుకట్ట వద్ద కాలకృత్యాలు తీర్చుకొనేందుకు వెళ్లిన ఓబాలునిపై దాడిచేసి గాయపర్చిన ఘటన మరువకముందే మళ్ళీ ఎలుగుబంటి ప్రత్యక్ష్యమవడంతో గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. గ్రామానికి చెందిన కొందరు యువకులు మంగళవారం సాయంత్రం గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయం వద్దకు వెళ్లిన సమయంలో ఎలుగుబంటి సంచరిస్తుండం యువకులకు కంటబడింది.ఎలుగుబంటి సంచారంతో ఆయువకులు భయాందోళనకు గురై గ్రామంలోకి పరుగెత్తుకు వచ్చి గ్రామస్తులకు, ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు.ఎలుగుబంటి సంచారం ఇది మొదటిసారి కాదని ఇలా చాలామార్లు జరిగాయని గ్రామస్తులు చెబుతున్నారు.ఎలుగు బంటి సంచారంతో బయటకు వెళ్లాలంటేనే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని వెళ్లాల్సి వస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఎలుగుబంటిని పట్టుకొనేందుకు ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేశామని,సోమవారం సైతం జిల్లాస్థాయి ఫారెస్ట్ అధికారులు గస్తీ నిర్వహించి ఎలుగుబంటి కోసం గాలించామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రతాప్ తెలిపారు.

## రైతులతో కాంగ్రెస్ నాయకుల సమావేశం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్





ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించే విషయం గురించి మంగళవారం సాలురా మండలం హుంసా, మంధర్నా, ఖాజాపూర్ గ్రామాలలోని రైతులతో కాంగ్రెస్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ నెల28న ఎడపల్లి మండలంలోని సరయు ఫంక్షన్ హాల్ లో షుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభ సన్నాక సమావేశం నిర్వహించి రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశానికి హుంసా, మంధర్నా ఖాజాపూర్ గ్రామాల నుండి పెద్ద ఎత్తున రైతులు తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హమ్దాన్, జిల్లా గ్రంథాలయచైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,పిసిసి డెలిగేట్ గంగ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. నరేందర్ రెడ్డి,బోధన్,సాలూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు,మంధర్నా రవి, ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శీను , ఏఎంసి వైస్ చైర్మన్ శీల శంకర్, సాలురా సోసైటీ చైర్మన్ అల్లే జనార్ధన్, అల్లే రమేష్,ఖాజాపూర్ అశోక్,మూర్గే శంకర్, ఛిద్రపు రాములు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుని ఆధ్వర్యంలో చర్చిలకు కేకుల పంపిణీ..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎడపల్లి మండలంలోని చర్చ్ లకు బిజెపి నాయకులు కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో మంగళవారం కేకుల వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రవంలో ఎడపల్లి చర్చ్ పాస్టర్ తిమోతి రాజు,సభ్యులు అజయ్,నాగభూషణం, మండల పాస్టర్లు, బిజెపి మండల ఉపాధ్యక్షులు నాయిని లక్ష్మణ్ గౌడ్, శివ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## యస్ యస్ డి గ్రామర్ హైస్కూల్లో అంగరంగ వైభవంగా క్రిస్మస్ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ లోని యస్ యస్ డి గ్రామర్ హైస్కూల్లో క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని, క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. ఈ క్రిస్మస్ పర్వదినమున క్రీస్తు పుట్టిన జననమును విద్యార్థులు నాటక రూపంలో ప్రదర్శించారు. ప్రభువైన ఏసుని స్తుతిస్తూ పాట లతో వీనుల విందు చేశారు. శాంతా క్లాస్ పిల్లలకు అనేక రకాల బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాలైన వినోద కార్యక్రమాల్లో పిల్లలు వారి ప్రతిభను నిరూపించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ రవీందర్ రావు , సతీమణి సురభి దుర్గావాణి , చైర్మన్ చెన్నమనేని స్రవంతి, ప్రిన్సిపల్ సురభి తేజస్విని , ఎకడమిక్ డీన్ మినాలిని,వైస్ ప్రిన్సిపల్ జయశ్రీ , ఇంచార్జి లు, స్టాఫ్ పేరెంట్స్, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# 42 శాతం రిజర్వేషన్లను ఎగవేసే ప్రయత్నం చేస్తే ఊరుకోబోం

- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుకై పోరాటం చేస్తాం
- బీసీల సంక్షేమ పథకాలకు ప్రభుత్వం తూట్లు
- బీసీ సంక్షేమం కోసం ఎన్ని నిధులు ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టీకరణ
- ఎమ్మెల్సీ కవితను కలిసిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ, విశ్వకర్మ కుల సంఘం నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని, హామీల అమలు కోసం పోరాటం చేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా బీసీలకు ఒక్క హామీ కూడా అమలు చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనను ఎగవేసే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. మంగళవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు, విశ్వకర్మ కుల సంఘాల నాయకులు ఎమ్మెల్సీ కవితను తన నివాసంలో కలిశారు. తమకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... బీసీల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులవృత్తులను కుదేలు చేస్తున్నదని విమర్శించారు. కుల వృత్తుల వారికి ప్రభుత్వం కనీస మద్దతు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అత్యధికంగా బీసీ విద్యార్థులు లబ్దీపొందే ఫీజు రియింబర్స్ మెంట్, పూలే స్కాలర్ షిప్ పథకాల నిధుల విడుదలలో ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. బీసీలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఐక్యతను చాటి హామీల అమలుకు ప్రభుత్వాన్ని నిలదీద్దామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో బీసీల కోసం అనేక విప్లవాత్మక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని, ఇప్పుడు వాటికి కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. ఇప్పటి వరకు బీసీ సంక్షేమానికి ఎంత ఖర్చు చేశారని చెప్పాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యునైటెడ్ ఫులే ఫ్రంట్ నాయకులు బొల్లా శివ శంకర్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్, దాసరి నరేష్ ముదిరాజ్, నాగభూషణం ముదిరాజ్, భిక్షపతి ముదిరాజ్, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చీఫ్, ఫౌండర్ విశ్వనాథుల పుష్పగిరి, జాతీయ సహాయ కార్యదర్శి చొల్లేటి ప్రభాకర్, అబ్బోజు రామ్ సుధాకరాచారి, హేమ జిల్లోజు, స్థపతి, యూత్ వింగ్ కార్యదర్శి నరేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## పేదల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదు..

### నిరుపేదలు ఏర్పరచుకున్న డబ్బాలను తొలగించడం దౌర్భాగ్యమైన చర్య..

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్ బి లో, ఎన్నో సంవత్సరాలుగా ఫుట్ పాతులపై జీవనం సాగిస్తున్న నిరుపేదల పట్ల జిహెచ్ఎంసి అధికారులు ట్రాఫిక్ పోలీసులు, నిరుపేదలు ఏర్పరచుకున్న డబ్బాలను తొలగించడం దౌర్భాగ్యమైన చర్యలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కెపిహెచ్బి కాలనీ 9 వ ఫెజ్ నుండి 5 వ ఫేజ్ వరకు ట్రాఫిక్ పోలీసులు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి తొలగించడం బాధాకరమని అన్నారు. రోడ్డుపై చిరు వ్యాపారం చేసుకొని బ్రతికే నిరుపేదల జోలికి వస్తే సహించే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, సాయిబాబా చౌదరి, తదితరులు పాల్గొన్నారు

## నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వాణ జరగాలి

### క్షత్రియకళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐఈఓ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఇంటర్ బోర్డు రూపొందించిన నియమ నిబంధనల ప్రకారంఫైళ్ళ నిర్వహణ కళాశాల నిర్వహణ జరగాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ఆదేశించారు. ఆర్మూర్ లోని క్షత్రియ ప్రైవేటు జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమాలపూడి రవికుమార్మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు. కళాశాల కార్యాలయం సిబ్బంది కళాశాల యాజమాన్యంతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు ప్రతి కార్యాలయ రిజిస్టర్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలు దొర్లకుండా చూడాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ప్రతి అంశమ్ పై శ్రద్ధ వహించాలని అన్నారు. విద్యార్థుల డేటాను సరిచేసుకునేందుకు సబ్జెక్టులు మార్చుకునేందుకు, ఫోటో సంతకము తప్పిదం సరిదిద్దుకోవడానికి ఇంటర్ బోర్డు మరో అవకాశం ఇచ్చిందని, డేటాను సారి చేసి కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు నిబంధనలను అతిక్రమించిన ఏ కళాశాలపై అయిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ అన్నారు. కళాశాల ఆవరణతో పాటు తరగతి గదులను, ప్రయోగశాలలను, కనీసం అవసరాల కల్పనపై పర్యవేక్షణ చేశారు. నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ, పాలనాపరమైన అనుమతులు, పరీక్ష ఫీజుల వసూలు, ఇతర అన్ని రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్, సిబ్బంది, అధ్యాపకులు హాజరయ్యారు.

## సావిత్రి బాయి పూలే పురస్కారాల కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బిసిటియు ఆధ్వర్యంలో నిర్వహించనున్న సావిత్రిబాయి పూలే అవార్డుల కరపత్రాలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. జనవరి 5వ తేదీన న్యూ అంబేద్కర్ భవనంలో నిర్వహించనున్న సావిత్రి బాయి పూలే పురస్కారాల కరపత్రాలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి వారి కార్యాలయాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం లోనే స్త్రీ విద్యను మొట్టమొదటి సారిగా ప్రవేశపెట్టిన ఘనత పూలే దంపతులకు దక్కుతుందని, వారిని ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకుని భోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్. గోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కంచరి రవికుమార్, కొట్టూరు రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షుడు ఎ. మోహన్, గౌరవ అధ్యక్షుడు కైరంకొండ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సతీష్, గౌరవ సలహాదారులు రమణ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనలో ప్రజాప్రతినిధి అండతో.. జోరుగా పేకాట...

### అక్రమార్కులకు సహకరిస్తున్న కొందరు పోలీసు అధికారులు...

### నామమాత్రపు కేసులు....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో జోరుగా పేకాట దందా నడుస్తోంది. ప్రధానంగా బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గ కేంద్రంలో కర్ణాటక తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో కొండల మధ్య రోజూ లక్షలాది రూపాయల ఆట సాగుతోంది. ఇతర రాష్ట్రాలకు చెందిన జూదరులు సురక్షిత ప్రాంతాలను ఎంచుకొని ముమ్మరంగా పేకాట ఆడుతున్నారు. కొంతమంది పోలీసులు మామూళ్లు తీసుకొని వారికి సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జుక్కల్ నియోజకవర్గంలో గత కొంతకాలంగా పేకాట ముమ్మరంగా సాగుతోంది. నియోజకవర్గంలోని బిచ్కుంద జుక్కల్ గుల్ల మరికొన్ని చోట్ల స్థావరాలను ఏర్పాటు చేసుకొని ఆడుతున్నారు. కొంతమంది పోలీసులు వారికి సహకరిస్తూ దాడులు జరిగే సమాచారాన్ని ముందుగానే చేరవేస్తూ చిక్కకుండా సహకరిస్తున్నారు. గతంలో పేకాడుతున్న వారిని బిచ్కుంద పోలీసు బృందం పట్టుకుంది. వారి వద్ద లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. బిచ్కుంద మండలకేంద్రంతో పాటు జుక్కల్ గుల్ల ప్రాంతాల్లో పేకాట నడుస్తున్నట్లు సమాచారం కీలక సమాచారం. అయితే జూదరులు కొంతకాలం ఒకచోట ఆడుతూ ఎవ్వరికీ అనుమానం రాకుండా వేరే ప్రదేశాలకు మరి కొంతకాలం మార్చుకుంటున్నారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో జుక్కల్ ఎస్సై పెద్ద గుల్ల శివార్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకొని వారి వద్ద 57,110 రూపాయలు, మూడు ద్విచక్ర వాహనాలు, అదేవిధంగా 7 మొబైల్స్ సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేశారు. కట్టుతప్పుతున్న పోలీసులు....ఇటీవల కాలంలో కొంతమంది పోలీసులు కట్టుతప్పుతున్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురవుతున్నారు. నియోజక వర్గంలోని ఒక మండలంలో గతంలో పనిచేసిన ఒక ఎస్సై పేకాట, బెట్టింగ్ నిర్వాహకులకు సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఎదుర్కొని చివాట్లు తిన్నారు. ఇదేఅదునుగా కొందరు పోలిస్ సిబ్బంది కూడా అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఓ ప్రజాప్రతినిధి అండతో జుక్కల్ గుల్ల ప్రాంతంలోని ఒక ఎస్ఐ పేకాటకు పూర్తిగా సహకరిస్తున్నారని, ఆయనకు అదే ప్రాంతంలోని ఒక సీఐ అండగా ఉన్నారని, వారి కనుసన్నల్లోనే ఈ వ్యవహారం నడుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా అధికారులకు ఇక్కడ జరుగుతున్న వ్యవహారంపై సమాచారం అందడంతో ఆ విషయాలపై లోతైన విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఈ మొత్తం వ్యవహారంపై ఎస్పీకు తెలిసినట్లు సమాచారం.

TIMES OF VARTHA (25-12-2024)MADK_times of varha main (13-2).qxd 12/25/2024 6:22 AM Page 6



# వినియోగదారుల సమాఖ్య ఆధ్వర్యంలో డిజిటల్ సౌలభ్యం పోస్టర్ల విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా లోని ఇందూరు వినియోగదారుల సమాఖ్య ఆధ్వర్యంలో తయారుచేసిన "వినియోగదారుల న్యాయపాలనకు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌర్లభ్యం" అనే పోస్టర్లను విడుదల చేశారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం 24 డిసెంబర్ 2024 జిల్లా కలెక్టరేట్ ప్రాంతంలో సివిల్ సప్లై అధికారుల సమక్షంలో గౌరవ అధ్యక్షుడు జాయింట్ కలెక్టర్ కిరణ్ కుమార్, సివిల్ సప్లై డిఎం ఏఎస్ఓ రవికుమార్ రాథోడ్, లీగల్ మెట్రాలజీ అధికారులు ఫుడ్ సేఫ్టీ అధికారులు, డ్రాగ్ ఇన్స్పెక్టర్లు, ఇందూరు కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శిలు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ నినాదం వినియోగదారులకు బహుళ ప్రయోజనాలు చేకూర్చనుందని, ప్రస్తుతం ఉరుకులు పరుగుల జీవితంలో నేరాలు, ఘోరాలు, మోసపూరిత ప్రకటనలు, ఆన్లైన్ మోసాలు, మూడు పువ్వులు ఆరు కాయలుగా విలసిల్లుతున్న కల్తీలు ఇవన్నీ ఒక ఎత్తు అయితే మరో ప్రక్క విద్య, వైద్యం, వ్యాపారంగా మారడం, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్స్, రియల్ ఎస్టేట్ లాంటి కొన్ని సంస్థలు చేస్తున్నటువంటి మోసాలకు వినియోగదారిలో విపరీతంగా నష్టపోతున్నారని సభ్యులు తెలిపారు. తమకు జరిగిన కష్టనష్టాలకు జిల్లా వినియోగదారుల కమిషన్లు, రాష్ట్ర కమిషన్లు, జాతీయ కమిషన్లు, రాష్ట్రంలోని వినియోగదారుల సంఘాలు పనిచేస్తున్నప్పటికీ సత్వర న్యాయం వినియోగదారుడు పొందలేకపోతున్నాడని, ఈ తరుణంలో భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల శాఖ వినియోగదారుల సంఘాల





కోరిక మేరకు వినియోగదారుల సౌలభ్యం కోసం 2019 వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపకల్పన చేసిందన్నారు. ఈ చట్టం ద్వారా మనము ఎక్కడ వస్తువు కొన్న ఉదాహరణకు ఢిల్లీలోను, బాంబేలోనూ మనం టూర్ లో వెళ్ళినప్పుడు ఏదైనా వస్తువు కొనుక్కొని వస్తామని, మనముండే ప్రదేశం కాని, ఏదైనా గ్రామీణ ప్రాంత ఏ జిల్లాలో వాళ్ళం అదే జిల్లాలో వినియోగదారుల కమిషన్లు కేసులు వేసుకొని నష్టపరిహారం పొందే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. మోసపూరిత ప్రకటనలు యాడ్ ఇచ్చే సెలబ్రిటీలకు 50 లక్షల వరకు జురుమానాతో పాటు జైలు శిక్ష విధించనుందని, కల్తీలు చేసిన వారికి కూడా జైలు శిక్షతోపాటు జుర్మాన విధించే విధంగా ఆన్లైన్ కొనుగోలు చేసే వాళ్ళు కూడా కష్టం నష్టం జరిగితే వినియోగదారుల కమిషనర్లను ఆశ్రయించవచ్చన్నారు. భారత ప్రభుత్వం సిసిపిఏ సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తప్పుడు ప్రచారం, మోసాలు చేసే పెద్ద పెద్ద కంపెనీల పైన కూడా సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీకి ఫిర్యాదు చేస్తే తక్షణం చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. స్టేట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ డిస్టిక్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీస్ ని కూడా పనిచేస్తూ ఉన్నాయన్నారు. కావున వినియోగదారులు వినియోగదారుల సంఘాల ప్రతినిధులు తమ ఇంటి వద్ద నుంచే తమ మొబైల్ ఫోన్ల ద్వారా, అంతర్జాలం ద్వారా ఫిర్యాదులు చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. అదే వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌలభ్యం, అందుకు జాతీయస్థాయిలో కన్స్యూమర్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం, వాట్సాప్ ద్వారా కూడా మనం మనము ఫిర్యాదు చేయవచ్చని, నేషనల్ కన్స్యూమర్ హెల్ప్లైన్ నెంబర్ 1915 లేదా 8800001915 ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని సూచించారు. వినియోగదారులమైన మనం మన హక్కులను తెలుసుకుందాం, బాధ్యతగా వ్యవహరించుదామని, ఇవి ఏ మన హక్కులు - వస్తువులను సేవలను ఎంపిక చేసుకునే హక్కు, సమాచారం పొందే హక్కు, ప్రాతినిధ్యం వహించే హక్కు- వినియోగదారుల రక్షణహక్కు, వినియోగదారుల విద్యను అభ్యసించే హక్కు, మన హక్కులను తెలుసుకుందాం అని పిలుపునిచ్చారు. విపని వీధిలో వినియోగదారుడే రారాజు అని చాటుకుందాం అని నినాదం చేశారు.

## బాన్సువాడలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### రాష్ట్ర వ్యవసాయసలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాన్సువాడ నియోజక వర్గంలోని 65 మంది ముఖ్యమంత్రి సహాయ నిది (సీఎం ఆర్ఎఫ్)లబ్ధిదారులకు రూ 21,67,000/- ల చెక్కులను మంగళవారం పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు. మండలాల వారిగా సీఎం ఆర్ ఎఫ్లబ్ధిదారుల వివరాలు.. బాన్సువాడ గ్రామీణ మండలం 10 మందిసీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 3,74,000/.-బాన్సువాడ మున్సిపాలిటీ 08 మంది సీఎం ఆర్యఫ్లబ్ధిదారులకు రూ 2,52,000/-.బిర్కూర్మండలం 05మందిసీఎంఆర్ఎఫ్లబ్ధిదారులకు రూ2,23,000/.-నసురుల్లబాద్ మండలం 07మందిలబ్ధిదారులకు రూ 2,31,500/-.మొస్రామండలం ముగ్గురు లబ్దిదారులకు రూ 91,000/-.చందూర్ మండలం నలుగురికీ లబ్దిదారులకు రూ 1,23,500/-.వర్ని మండలం 10 మంది లబ్దిదారులకు రూ 3,45,000/-.రుద్రుర్ మండలం నలుగురికీ లబ్దిదారులకు రూ 1,29,500/.-కోటగిరి మండలం 9 మంది లబ్దిదారులకు రూ 2,90,000/-.పోతన్గల్ మండలం ఐదుగురికీరూ1,07,500/-.మొత్తం నియోజక వర్గం లో 65 మంది సీఎంఆర్ఎఫ్లబ్ధిదారులకు రూ 21,67,000/- మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలోబాన్సువాడనియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

## గోమాతకు ఘనంగా అంత్యక్రియలు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండల పరిధిలోని ఏఆర్పీక్యాంపు గ్రామంలోని గోశాలలో ఓఆవు చనిపోయింది. ఆఆవుకు గ్రామస్తులు, యువకులు ఘనంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఎన్నో దూడల్ని కన్న ఆఆవు మృతి చెందడంతో ఎంతగానో వేదన చెందారు. ఇంటిలో వ్యక్తిలా పెంచుకున్న ఆగోవును ఏదో ఒక జంతువు చనిపోతే పడేసినట్లుగా పడేయటం వారికి మనస్సు ఒప్పలేదు. దీంతో మనిషికి చేసినట్లుగానే గోమాతకు అంత్యక్రియలు జరపాలనుకున్నారు. దీంట్లో భాగంగా ఆగోవు మృత కళేబరానికి ఎర్రని వస్త్రాన్ని కప్పారు. దానిని జేసిబిలో ఉంచి ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణలతో బాజా బజంత్రిల మధ్య ఆఆవుకు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## కేపిహెచ్బిలో శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు..

### ముఖ్య అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, ఇంచార్జి బండి రమేష్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి టెంపుల్ బస్ స్టాప్ లో కెపిహెచ్ బి కల్చరల్ అసోసియేషన్ వారి, శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, నియోజకవర్గం ఇంచార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి అనుసరణీయాలన్నారు ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా ఆర్గనైజ్ చేసినందుకు సతీష్ రెడ్డి ని, ఈ కార్యక్రమాన్ని చక్కగా తీర్చిదిద్దినటువంటి హే రేబో చర్చ్ పాస్టర్ స్టీఫెన్, ఈ సందర్భంగా బండి రమేష్ , అభినందించారు ఈ కార్యక్రమంలో పాస్టర్స్, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు..

## ఆల్విన్ కాలనీ డివిజన్లో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు..

### హాజరైన యువనేత రామకృష్ణ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

క్రిస్మస్ పండుగ సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కమలమ్మ కాలనీ, పీజేఆర్ నగర్ కాలనీ లలో మంగళవారం నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిధిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో పాస్టర్స్ ఇజ్రాయిల్, సత్యరాజ్, విక్టర్ ఇమ్మానుయేల్, దయానిధి, దేవదాస్, నాగభూషణం, సీమోను, ఏసుబాబు, రవీందర్, కరీమ్, బషీర్, ఖలీమ్, కోరా ముత్యాలరావు, సాయిబాబు, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు..



## ప్రభుత్వం 'కుంభకర్ణుని'లా నిద్రిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)..



ఆయన అడిగారు. 'టీ తాగుతూ సాగించిన సంభాషణల్లో ఆదాయం స్తంభించడం, ద్రవ్యోల్బణం అదుపు లేకుండా పెరుగుతుండడం వల్ల గృహిణుల జీవన సమస్యలను మేము అవగాహన చేసుకున్నాం. పొదుపు చేయడం అసాధ్యంగా మారింది, ఆహార ఖర్చులు భరించేందుకు రిక్షా చార్జీకి రూ. 10 సమీకరించడం కూడా ఎలా కష్టంగా మారిందో గ్రహించాం' అని రాహుల్ వివరించారు. ద్రవ్యోల్బణం ప్రభావం గురించి తమ అనుభవాలను తనతో పంచుకోవలసిందిగా తాను ప్రజలను కోరినట్లు ఆయన తెలిపారు. ఆర్థిక వ్యవస్థ నిర్వహణపై ప్రభుత్వాన్ని కాంగ్రెస్ తూర్పారపడుతోంది, పెరుగుతున్న నిరుద్యోగిత, ధరలపై పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది.

## కార్పొరేట్ల స్వార్థం కోసమే మణిపూర్లో అల్లర్లు

(మొదటి పేజీ తరువాయి)..

దేశాలు తమ బడ్జెట్లో 40 నుంచి 50 శాతం ఆయుధాలు, రక్షణ కోసమే కేటాయిస్తున్నాయని అన్నారు. గాజాలో జరుగుతున్న మారణకాండకు మన రాష్ట్రంలోని అదానీ కంపెనీలో తయారవుతున్న డ్రోన్లే కారణమనీ, వాటిని కట్టడి చేయడంపై సీఎం దృష్టి సారించాలని కోరారు. ప్రపంచ శాంతి సంఘం అధ్యక్షులు పల్లబ్సేన్ గుప్త మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రజలు శాంతిని కోరుకుంటున్నప్పటికీ, అనేక దేశాలు యుద్ధాల బాటపట్టాయని అన్నారు. వాటిని భారత్తో పాటు శాంతిని కోరుకునే వారు అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ సరైన సమయంలో యాదవరెడ్డి పుస్తకం రాశారని కొనియాడారు. పార్లమెంట్ సభ్యులు మల్లురవి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్నదని గుర్తు చేశారు. మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్కుమార్ మాట్లాడుతూ మూడో ప్రపంచ యుద్ధాన్ని నివారించడంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీతో పాటు క్యూబా అధ్యక్షులు ఫెడరల్ క్యాస్ట్రో తదితరులు కృషి చేశారని గుర్తు చేశారు. ఆల్ ఇండియా పీస్ అండ్ సాలిడిరిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఒబేదుల్లా కోత్వాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పుస్తక కర్త యాదవరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతరావు, ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ళ సురేష్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ న్యాయమైన డిమాండ్స్, సమస్యల పరిష్కారం కోసం గత 15 రోజులుగా నిరవధిక సమ్మెకు దిగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల, ఉపాధ్యాయులందరి డిమాండ్లు వెంటనే నెరవేర్చాలని టిపిటిఎఫ్ సంఘ ఆధ్వర్యంలో ప్రచురించిన కరపత్రాలు నిరవధిక సమ్మె శిభిరంలో విడుదల చేసి పంపిణీ చేశారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ళ సురేష్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు వారు కోరుతున్నవి గొంతెమ్మ కోరికలు కాదని, సీఎం రేవంత్ రెడ్డి హామీల అమలు మాత్రమే ఆకాంక్షిస్తున్నారన్నారు. గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖలో నామమాత్రపు వేతనాలతో చాకిరి చేసి జీవితాలను వెల్లదీస్తూన్నవారని, అదే సందర్భంలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, ఇప్పుడు పట్టించుకోకుండా నిర్లక్ష్యం కాలయాపన చేయడం భావ్యం కాదని అన్నారు. సానుకూల దృక్పథంతో సమస్యను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని వారు కోరారు. మరోవైపు కేజీబీవిలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థుల విద్యకు దూరమవుతున్నారని, వెంటనే వారి సమస్యలకు పరిష్కారం చూపిస్తూ సమ్మెకు తెర దించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా తదితరులు సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కు మెమొరండం సమర్పణ : ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి నిరవధిక సమ్మెను వెంటనే విరమింపచేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ పరిపాలన అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. అరవింద్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘ నాయకులు రాజు, విజయ్, ఉపేందర్, గంగమణి, సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన వస్తువులు పొందడం వినియోగదారుల హక్కు

- నకిలీ వస్తువులపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి
- నకిలీ బస్సులు గుర్తించి ఫిర్యాదు చేయండి చర్యలు చేపడతాం
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

వ్యాపారస్తులు నాణ్యత ప్రమాణాలు లేని నిత్యవసర వస్తువులు విక్రయించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. వినియోగదారులు నాణ్యత ప్రమాణాలతో కూడుకున్న వస్తువులు కొనుక్కోవడం వారి హక్కు అని, ఎక్కడ వారు నష్టపోకుండా ఉండటానికి చైతన్యవంతులు కావడం ఎంతైన అవసరం అని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. నకిలీ వస్తువుల మోసాల నుండి బయట పడాలంటే వినియోగదారులలో చైతన్య అవసరమన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించబడింది. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా పౌరసరఫరాల అధికారి అధ్యక్షత వహించగా జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులలో వినియోగదారుల పరిరక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. నాణ్యమైన వస్తువు సేవలను పొందడం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని అన్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో ఉండే రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే విధంగా వినియోగదారుల హక్కుల సంఘాలు వారికి అండగా ఉంటూ సేవలందించాలని కోరారు. విద్యావంతులకే కాక సామాన్యులకు కూడా సరైన న్యాయం జరిగినప్పుడే వినియోగదారుల దినోత్సవానికి సార్ధకత అని తెలిపారు. రైతులను చైతన్య పరిచే విధంగా పాటల రూపంలో వినియోగదారులకు చైతన్య పరచాలని వినియోగదారుల సేవా సంఘాలను కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ "మనిషి పుట్టుక నుండి మరణం దాకా అడుగడుగునా వినియోగదారుడే" అని తెలుపుతూ మారుతున్న సమాజంలో అన్ని రంగాలలో డిజిటల్ సేవలు ఆన్లైన్ సేవలు అందుతున్నట్లే వాటికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం కూడా ఆన్లైన్లో వర్చువల్ విధానంలో జరపడం వలన వినియోగదారులకు సమయము డబ్బు ఆదా అవుతాయని తెలిపారు . జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ మహిళల ద్వారా డిజిటల్ విద్యతో సమాంతరంగా వినియోగదారుల విద్యావిజ్ఞానం ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం ప్రత్యేక అంశంగా " వర్చువల్ విధానంలో వినియోగదారుల కేసుల పరిష్కారం " కాగా ఈ విషయంపై వినియోగదారుల సంస్థల తరఫున శ్రీనివాసరావు మరియు బాలేశ్వర్ పాల్గొని ప్రసంగించారు. వినియోగదారులకు సరైన సేవలు నాణ్యత లోపం లేని వస్తువులు అందించడమే వినియోగదారుల చట్టం ప్రధాన ఉద్దేశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వనజాత, జిల్లా మేనేజర్



సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారి జగదీష్ కుమార్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అశ్విని కుమార్, జిల్లా తూనికల కొలతల అధికారి వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఓ రోజా రాణి, వినియోగదారుల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
25-12-2024


## ఎమ్మెల్యే వివేకానంద వ్యాఖ్యలను ఖండించిన బొమ్మకంటి సైదులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తెలంగాణ మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ గా మెట్టు సాయికుమార్ ని నియమించడం పట్ల కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ కమిటీ ఖమ్మం జిల్లా చైర్మన్ బొమ్మకంటి సైదులు ముదిరాజ్ ఖండిచారు. మంగళవారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ గా పిట్టల రవీందర్ ముదిరాజ్ ను నియమించినప్పుడు ఎందుకు విమర్శించలేదని,ఎమ్మెల్యే స్థాయిలో ఉండి ఇలాంటి చౌకబారు విమర్శలు మానుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ చైర్మన్ నారాయణపురం మహేందర్ ముదిరాజ్, మొయినాబాద్ మండల చైర్మన్ తలారీ బిక్షపతి ముదిరాజ్, ఫిషర్మెన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోమన్ క్యాథలిక్ చర్చ్ శంకుస్థాపన మహెూత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండలం పరిధిలో లక్ష్మీపురం గ్రామంలోని రోమన్ క్యాథలిక్ చర్చ్ వారు నిర్మించే శంకుస్థాపన లో, ముందుగా గ్రామములో ఉన్న కార్మెల్ మాత పుణ్యక్షేత్రంలో కార్మెల్ మాత కు పూలమాలవేసి, అనంతరం ఏర్పాటు చేసిన స్థలంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని ఖమ్మం పీఠాధిపతులు మహా ఘన సగిలి ప్రకాష్, బిషప్ తండ్రిచే అత్యంత భక్తి శ్రద్దలతో ప్రార్థనలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. బిషప్ తండ్రి మాట్లాడుతూ, నా మందిరము సకల జాతులకు ప్రార్థన మందిరముగా ఉంటుందని యేసు పలికిన మాటలను గుర్తు చేస్తూ, ప్రతి క్రైస్తవులు భక్తిశ్రద్ధలతోనే ప్రేమ అనురాగాలతోనే ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటూ ఉన్నదానిలోని పేదలకు పంచాలని ఈ క్రిస్మస్ పండుగ ప్రతి క్రైస్తవునికి కొత్త జీవితాన్ని వెలుగును నింపాలని ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమంలో విచారణ గురువులు మలమటి ఏసురత్నం. బిషప్ సెక్రెటరీ టి, విజయ్. గురువులు, కన్య స్త్రీలు. గ్రామ పెద్దలు, కిలారు వెంకటేశ్వరరావు, రామ కోటయ్య, పత్తి రాధాకృష్ణ, రమేష్, కిలారు మల్లికార్జున రావు, బిపి నాయక్, మర్రి రామారావు, ఇరుగు దేవస్వామి, ఇరుగు రాజు, కృష్ణ.నాగరాజు, రమేష్, శివకృష్ణ, కిరణ్, శాంతయ్య, ఏసు, సీతారాములు, శ్రీను, సంఘ పెద్దలు, క్రైస్తవ సోదరి, సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

## నాలుగు గంటలు.. 50కిపైగా ప్రశ్నలు

(మొదటి పేజీ తరువాయి)..



ఆయన పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యారు. మొదటగా అల్లుఅర్జున్‌ను ఆ రోజు సంధ్య థియేటర్‌కు వచ్చేటప్పుడు ఎవరి అనుమతి తీసుకున్నారని ప్రశ్నించినట్టు తెలిసింది. పోలీసులు అనుమతి ఇచ్చారని మీకు ఎవరు చెప్పారని, పోలీసులు అనుమతి నిరాకరించి నట్టు మీకు సమాచారం ఇచ్చారా? లేదా?.. తొక్కిసలాటలో రేవతి చనిపోయినట్టు థియేటర్లో ఉన్నప్పుడు తెలిసిందా లేదా అని అడిగినట్టు తెలుస్తోంది. అనుమతి లేకుండా రోడ్డు షో ఎందుకు నిర్వహించారని ప్రశ్నించగా అల్లు అర్జున్ సమాధానం దాటవేశారని తెలిసింది. బౌన్సర్ల గురించి పలుమార్లు ప్రశ్నించినట్టు సమాచారం. సుదీర్ఘంగా విచారించిన అనంతరం మూడు గంటల సమయంలో అల్లు అర్జున్‌ను పోలీసులు పంపించారు. అయితే విచారణ నిమిత్తం అందుబాటులో ఉండాలని ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరు కావాలని పోలీసులు అల్లు అర్జున్‌కు సూచించినట్టు తెలిసింది.

## సంధ్య థియేటర్ ఘటన యాదృచ్ఛికం

### రేవతి కుటుంబానికి అండగా నిలబడతాం

### కిమ్స్‌లో శ్రీతేజ్‌ను పరామర్శించిన దిల్ రాజు

### అర్జున్‌పై కేసు సరికాదన్న రేవతి భర్త భాస్కర్

హైదరాబాద్ : సంధ్య థియేటర్ ఘటన ఎవరూ కావాలని చేసింది కాదని, అది ప్రమాదవశాత్తు జరిగిందని ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు అన్నారు. చిత్ర పరిశ్రమను ప్రభుత్వం దూరం పెడుతోందనేది దుష్ప్రచారం మాత్రమేనని అన్నారు. చిత్రపరిశ్రమకు అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం రేవతం÷– రెడ్డి ఇప్పటికే అన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. త్వరలోనే సినీ పరిశ్రమ ప్రతినిధులం వెళ్లి సీఎంను కలుస్తామని అన్నారు.. ఎలాంటి సమస్యలు రాకుండా చూసే బాధ్యత నాపై ఉంది‘ అని దిల్ రాజు పేర్కొన్నారు. ఈ ప్రతిష్టంభన రాకుండా చూస్తానని అన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన రేవతి కుటుంబానికి అండగా ఉంటామని కూడా దిల్ రాజు ప్రకటించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను నిర్మాత దిల్ రాజు మంగళవారం పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం. సీఎం రేవంత్ రెడ్డి నన్ను ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించారు. నేను అమెరికాలో ఉన్నందున ఇన్ని రోజులు రాలేకపోయా. అమెరికా నుంచి రాగానే ముఖ్యమంత్రిని కలిశా. అల్లు అర్జున్‌ను త్వరలోనే కలుస్తా. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను చూస్తున్నా. దానికి త్వరలోనే ఫుల్‌స్టాప్ పెడదాం. సినీ పరిశ్రమ వారితోపాటు ప్రభుత్వ పెద్దలను త్వరలోనే కలిసి పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తా. చిత్ర పరిశ్రమ, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటా. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం. రేవతి భర్త భాస్కర్‌కు ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం.

# ఫలించిన హైవే వాహనదారుల చిరకాల కల

- ఎన్‌హెచ్ 163, ఎన్ హెచ్ 202లో అండర్ పాస్ బ్రిడ్జీల నిర్మాణాలకు కేంద్రం పచ్చ జెండా
- కొండమడుగు,అంకుశాపూర్, అండర్ పాస్ బ్రిడ్జీల నిర్మాణానికి టెండర్లు
- ఘట్కేసేర్, బీబీనగర్ ఎయిమ్స్, సింగమ్మగూడెం అండర్ పాసలకు డిపిఆర్, టెండర్ ప్రక్రియల అమోదం
- అనంతారంలో జంక్షన్ రంబుల్ స్ట్రిప్ పెడేస్ట్రియన్ లోలార్ బ్లింకర్లు / పవర్ బ్లింకర్ల ఏర్పాటు
- ఎన్ హెచ్ 202 జాతీయరహదారి లోని చౌటుప్పల్, చిట్యాల, పెదకార్తి ధర్మోజిగూడ ఫ్లైఓవర్ బ్రిడ్జిల నిర్మాణాలకు ప్రక్రియ పూర్తి
- భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి








భారత దేశంలోనే కలిగి ఉన్న జాతీయ రహదారులలో 202 జాతీయ రహదారి తెలంగాణ రాష్ట్రంలోని కొడంగల్ (రావుల పల్లి) చత్తీస్‌గడ్‌లోని భూపాలపట్నం రహదారి హైదరాబాద్, ఉప్పల్, ఘట్కేసర్, భువనగిరి, జనగాం, కాజీపేట, హనుమకొండ, వరంగల్, వంటి ప్రధాన రహదారులకు కలుపుతుంది. పూర్వం 163 హైదరాబాద్ హనుమకొండ జాతీయ రహదారి గా పిలిచేది ప్రస్తుతం 202 జాతీయ రహదారిగా కేంద్ర ప్రభుత్వం మార్చింది. ముఖ్యంగా 163 జాతీయ రహదారి స్టార్టింగ్ పాయింట్ అంటే కొడంగల్ కర్ణాటక సరిహద్దు నుండి హైదరాబాద్ వరకు మార్చబడింది. ఈ జాతీయ రహదారి 474 కిలోమీటర్ల పొడవు లో నిర్మించబడింది. తెలంగాణతో బాటు ఛత్తీస్ గడ్ రాష్ట్రాల్లోని వివిధ జిల్లాలోని అనే నగరాలు, పట్టణాలకు 163 జాతీయ రహదారి కలుప బడింది. జాతీయ రహదారి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే లో ప్రమాదాల నివారణ కోసం గుర్తించిన బ్లాక్ స్పాట్లలో అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణాల కోసం ఎంపీ గారి కృషితో కేంద్రం పచ్చ జెండా ఊపడంతో చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రణాధాతగా చరిత్రలో మిగిలిపోతారని ప్రజలు భావిస్తున్నారు. జాతీయ రహదారుల ప్రమాదాలను నివారించడానికి వాహనాల మరియు పాదచారులకు భద్రత మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల కారిడార్ల అభివృద్ధిలో భాగంగా లేదా స్వతంత్ర రహదారి భద్రత పనులలో భాగంగా వివిధ రహదారులలో భద్రత చర్యలను చేపట్టనున్నట్లు ఎంపీ తెలిపారు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎన్ హేచ్ 163, ఎన్ హెచ్ 65లోని రహదారుల భద్రతను మెరుగుపరచడానికి అనేక చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని ఎంపీ తెలిపారు. హైదరాబాద్ హనుమకొండ జాతీయ రహదారిపై బ్లాక్స్ స్పాట్లుగా గుర్తించిన కొండమడుగు, అంకుషాపూర్ లలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాల కోసం ఇప్పటికే టెండర్లు ఆహ్వానించబడ్డాయని, అంతేగాక ఘట్కేసర్, బిబినగర్ ఎయిమ్స్, భువనగిరి సింగన్నగూడెం జాతీయ రహదారి పై అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం కోసం ఇప్పటికే డిపిఆర్ సిద్ధం చేశారని త్వరలోనే టెండరింగ్ ప్రక్రియ పూర్తికానున్నదని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా భువనగిరి మండలం అనంతారంలో జంక్షన్ నిర్మించను న్నామని, అదేవిధంగా రామచంద్రపురం వద్ద రంబుల్ స్ట్రిప్స్, పేడ్రియఎన్ గార్డ్ పట్టాలు సోలార్ బ్లింకర్లు, ఫ్లవర్ బ్లింకర్లు ఏర్పాటు చేసేందుకు కేంద్రం ఆమోదించిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. అదేవిధంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ట్రాఫిక్ వేరు చేయడానికి, పాద చారుల భద్రత మెరుగుపరచడానికి 8 సంఖ్యలు వియుపి లతోపాటు 17.275 కిలోమీటర్ ల మేర సర్వీస్ రోడ్, మూడు నెంబర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎన్ హెచ్ 65 హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై చోటుప్పల ఫ్లైఓవర్ బ్రిడ్జి, చిట్యాల పెదకాపర్తి వద్ద వియుపి, ధర్మాజీగూడెం లో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జాతీయ రహదారులలోమానవ రహిత రైల్వే క్రాసింగ్ లు లేవని, చౌటుప్పల్ లోని మల్కాపురం ఆందోల్ మైసమ్మ దేవాలయ నిర్మాణానికి భూ సేకరణ సం బంధించిన ఫైలు కమిషనర్ ఆఫ్ ల్యాండ్ రెవెన్యూ కార్యాలయంలో తదుపరి చర్యల కోసం పంపటం జరుగు తుందని ఎంపీ చమల కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

### ఏ పార్లమెంట్ సభ్యులు చేయని పనిని చామల చేశారు

హనుమకొండ - హైదరాబాద్, హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారుల్లో కలిగి ఉన్న బ్లాక్ స్పాట్స్ (ప్రమాదాల కేంద్రాలలో) అండర్ పాస్ బ్రిడ్జిలను జాతీయ రహదారుల సంస్థ రోడ్ల నిర్మాణం చేపట్టేటప్పుడు నిర్మించకపోవడంతో ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకోవడంతో ఎందరో వాహన చోదకులు తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోయారు. ఈ తరుణంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి రాగానే సత్వరమే స్పందించి పార్లమెంట్లో తన గళాన్ని వినిపించారు. అండర్ ఫాస్ బ్రిడ్జిల నిర్మాణాల కోసం నేషనల్ హైవే మంత్రి నితిన్ గడ్గరితో సమావేశమై అనతి కాలంలోనే అనుమతులను పొందటంతో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు హర్ష వ్యక్తపరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో హైదరాబాద్ విజయవాడ, హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారులలో చోటు చేసుకున్న ప్రమాదాలలో వందలాదిమంది తమ ప్రాణాలను ఎందుకు కోల్పోతున్నారని విషయంపై నేషనల్ హైవే అథారిటీ సర్వే నిర్వహించి గుర్తించిన ప్రమాద బ్లాక్ స్పాట్ లలో భవిష్యత్తులో ప్రజలు తమ ప్రాణాలు కోల్పోకుండా ప్రమాదాలను నివారించేందుకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ కు కొత్తగా ఎంపికైన పార్లమెంట్ సభ్యుడైనప్పటికీ పలుమార్లు తన గళాన్ని వినిపించి గతంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా ఎంపికైన ఏ సభ్యుడు పార్లమెంట్లో పోరాడిన దాఖలాలు లేవని, అయితే పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన అనతి కాలంలోనే హైవేలపై చోటు చేసుకుంటున్న ప్రమాదాల నివారణ కోసం కృషి చేయడం అభినందనీయమని ప్రజలు అంటున్నారు.

# నాలుగేండ్లలో 20లక్షల ఇండ్లు నిర్మిస్తాం



(మొదటి పేజీ తరువాయి)..

లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు హౌసింగ్ కార్పొరేషన్ బలోపేతం చేస్తున్నామనిచ గత ప్రభుత్వం ఈ విభాగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆయన తెలిపారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న 95శాతం కార్పొరేషన్ ఉద్యోగులను వెనక్కి తీసుకురావడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ ఏడాది నాలుగన్నర లక్షల ఇండ్ల నిర్మాణమే కాకుండా 20 లక్షల ఇళ్లు నిర్మించడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియగా ఆయన చెప్పారు. చిన్నచిన్న తప్పులు కూడా జరగకుండా అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. మొదటి విడతలో వికలాంగులు, వితంతువులు వంటి వారికి అవకాశం ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నిబంధనల మేరకు కొంతమందిని తిరస్కరించినా రాష్ట్ర ప్రభుత్వం తరపున వారికి ఇళ్లు ఇస్తామని ఆయన తెలిపారు. కేంద్రం విధించే నిబంధనలను ఆమోదిస్తూ కేంద్ర నిధులను తీసుకుంటామన్నారు. ఈ విషయంలో తాము ఎటువంటి బేషజాలకు పోయేది లేదన్నారు.

### హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణం చేపడుతాం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం విషయంలో తగ్గేది లేదని మంత్రి తెలిపారు. తల తాకట్టుపెట్టయినా ఇళ్లు నిర్మిస్తామని మంత్రి పేర్కొన్నారు. దీనికి సంబంధించి సిఎం రేవంత్ రెడ్డి పేషి మొదలు కొని తన పేషీ, ముఖ్యఅధికారుల కార్యాలయాల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటుచేస్తామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రత్యేక విధి, విధానాలు ప్రకటిస్తామని మంత్రి ప్రకటించారు. వారంరోజుల్లోగా ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ట్, టోల్ ఫ్రీ నెంబర్లు ఇస్తామన్నారు. రాష్ట్రంలోని ఏ మారుమూల తండా, లేదా గ్రామం నుంచైనా ఫిర్యాదు చేస్తే తక్షణం స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదు దారునికి తిరిగి వివరాలు అందిస్తామన్నారు. ఇప్పటికే గ్రామాల వారీగా రెవెన్యూ అధికారుల నియామకానికి నిర్ణయించామని, త్వరలోనే 1,200 మంది సర్వేయర్లను నియమిస్తామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో రేషన్‌కార్డులతో సంబంధం లేకుండా సొంత స్థలం ఉన్నవారికి తొలుత ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. గ్రామాల వారీగా ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారులను ఎంపికచేస్తాయని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఏ అధికారి తప్పుచేసినా కఠినచర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇళ్లను కూడా నిర్మిస్తామని, హైదరాబాద్ నలువైపులా వందేసి ఎకరాలను సమీకరించి హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఇళ్ల నిర్మాణం చేపడతామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి బుద్ధ ప్రకాష్, ఎండి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

### స్వగృహలో జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తాం

స్వగృహ టవర్స్‌కు సంబంధించి పోచారంతో పాటు కొన్ని చోట్ల మిగిలిపోయిన ఇళ్లకు సంబంధించి జర్నలిస్టులకు అవకాశం ఇస్తామని మంత్రి పొంగులేటి హామీనిచ్చారు. తమకు కూడా ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం ఇస్తారా అని ఆయన్ను అడగ్గా ప్రస్తుతం పేదల కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందని మంత్రి తెలిపారు. జర్నలిస్టుల కూడా స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం భావించినా చివరినిమిషంలో కొన్ని కారణాలు ఇబ్బందులు ఎదురయ్యాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం హౌసింగ్ ఆధ్వర్యంలో ఉన్న స్వగృహ ఇళ్లలో జర్నలిస్టులకు అవకాశం కల్పిస్తామని, రెండురోజుల్లో హౌసింగ్ ఎండి, మీడియా అకాడమీ చైర్మన్‌లు ఒకసారి ఆ ఇళ్లను పరిశీలిస్తే దానికి సంబంధించిన విధి, విధానాలను ప్రకటిస్తామని మంత్రి తెలిపారు.